ప్రజాశక్తి
శనివారం 11 మే 2024 12 పేజీలు

కర్నూలు

నంద్యాల

సాయంత్రానికి

గప్‌చుప్

- నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం
-మొదలైన ప్రలోభాలు

ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంలో ముగియనుంది. ఇప్పటి వరకూ హోరెత్తిన మైకులు బంద్ కానున్నాయి. ఇప్పటికే ఓటర్లను ప్రలోభపెట్టే కార్యక్రమాలను అధికార, ప్రతిపక్షపార్టీల నాయకులు మొదలుపెట్టారు. కోట్లల్లో నగదు చేతులు మారుతోంది...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మండుటెండల్లో రాష్ట్రాన్ని మరింత హీటెక్కించిన ఎన్నికల ప్రచార పర్వానికి శనివారం సాయంత్రంతో తెరపడనుంది. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం 6 గంటలకు అన్ని రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు వారి ప్రచార పర్వాన్ని ముగించాల్సి ఉంది. ఆ సమయంలో అభ్యర్థులు లౌడ్ స్పీకర్లు గానీ, ప్రచారం గాని నిర్వహించకూడదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 278 మంది ఎన్నికల బరిలో నిలిచారు. రెండు పార్లమెంట్ స్థానాలకు 50 మంది, 14 అసెంబ్లీ స్థానాలకు 228 మంది పోటీ పడుతున్నారు. అత్యధికంగా నంద్యాల పార్లమెంటుకు 31 మంది పోటీ పడుతుండగా అత్యల్పంగా మంత్రాలయం అసెంబ్లీకి ఎనిమిది మంది పోటీ పడుతున్నారు. కర్నూలు జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 107 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్‌కు 19 మంది, ఏడు అసెంబ్లీ స్థానాలకు 88 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ఇండియా వేదిక అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆరు స్థానాల్లో కాంగ్రెస్ తరపున, ఒక స్థానంలో సిపిఐ తరపున ఇండియా వేదిక అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నంద్యాల

వార్త 3లో



పోలీసు సిబ్బంది అప్రమత్తం

- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు, ఎస్‌పి జి.కృష్ణకాంత్

ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు, కర్నూలు ఎస్‌పి జి.కృష్ణకాంత్ అన్నారు. మే13న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం వారు సంయుక్తంగా ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరులలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

వార్త 3లో

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, పక్కన జిల్లా ఎస్పీ

ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట చర్యలు : కలెక్టర్

పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికలకు సంబంధించి ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

3లో

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్, సిపిఎం నాయకులు

అంకితమై పని చేస్తాం.. గెలిపించండి

- సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గతంలో సిపిఎం గెలిచిన సందర్భంగా ఎలా పనిచేసామో అలానే అంకితమై పని చేస్తామని సిపిఎంను గెలిపించాలని పాణ్యం అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఆయన నగర పరిధిలోని అబ్బాస్ నగర్, రవీంద్ర స్కూల్, శ్రీరామ్ నగర్ ఏరియాలలో ఇల్లు తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటిదాకా దోమలతో ప్రజలు యుద్ధం చేశారని ఆ దోమల నియంత్రణకు సైతం పోరాటం ద్వారానే తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఈ నగరానికి దాపురించిందన్నారు. నగరంలో తీవ్రంగా ఉన్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని, విస్తరించిన కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, వారి ఉపాధి కోసం పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. రాజకీయంలో

వార్త 3లో

ఆలూరులో త్రిముఖ పోటీ

- వైసిపి, టిడిపికి ధీటుగా కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రధానంగా వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలో హోరెత్తిస్తున్నాయి. వైసిపి అభ్యర్థి బి.విరుపాక్షి, టిడిపి అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కిషోర్‌ల మధ్య పోటీ నెలకొంది. వైసిపి అధిష్టానం చాలా ముందుగానే బుసినే విరుపాక్షిని అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేశారు. విరుపాక్షితో పాటు వైసిపిలో చేరిన టిడిపి నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మసాల పద్మజ, కోట్ల హరి చక్రపాణి రెడ్డి, శశికళ కృష్ణమోహన్ విస్తృతంగా ప్రచారం చేస్తూ విరుపాక్షి గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. విరుపాక్షి తన ప్రచారంలో ప్రధానంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్ల అభిమానాన్ని చురగొనేందుకు ప్రయత్నిస్తున్నారు. టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్‌ను అధిష్టానం ప్రకటించడంలో జాప్యం చేయడంతో ప్రచారానికి కొంత ఆటంకంగా మారింది. వీరభద్ర గౌడ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత కూడా ప్రచారం త్వరగా చేపట్టలేదు. చివరి వారం రోజుల నుంచి మాత్రం వీరభద్ర గౌడ్ ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇండియా కూటమిలో ప్రధాన పార్టీలైన బిజెపి, జనసేనకు భాద్యతలు ఇవ్వకుండా టిడిపి అభ్యర్థి అన్ని తానై ఎన్నికల బరిలో గెలుపు కోసం పోటీ పడుతున్నారు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ అభ్యర్థిత్వాన్ని చివరిలో ప్రకటించినప్పటికీ వామపక్షాల మద్దతుతో ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తున్నారు. ఆలస్యంగా ప్రచారం మొదలు పెట్టినా ప్రచారంలో దూసుకుపోతున్నారు. మరో రెండు రోజుల్లో పోలింగ్ జరగనున్న తరుణంలో గెలుపు కోసం ప్రధాన పార్టీల అభ్యర్థులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

విరుపాక్షి, వీరభద్ర గౌడ్, నవీన్ కిషోర్

టిడిపి బలం, బలగం చూపాలి

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి బలం.. బలగం చూపించే సమయం వచ్చిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని బూదూరు, వి.తిమ్మాపురం, ఎం.తండా, మంత్రాలయం గ్రామంలో జనసేన ఇన్‌ఛార్జీ వాల్మీకి లక్ష్మన్న, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, ఇతర నాయకులతో కలిసి రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏవీ జరగలేదని విమర్శించారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ రాబోయేది ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వమేనని లక్ష్మన్న జోష్యం చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. తాను ఎమ్మెల్యే అయిన వెంటనే అన్ని సమస్యలనూ పరిష్కరిస్తానని, తనను గెలిపించాలని రాఘవేంద్ర రెడ్డి కోరారు. టిడిపి నాయకులు పూజారి వ్యాసరాజాచార్, అశోక్ రెడ్డి, చావిడి వెంకటేష్, వరదరాజులు, నరసింహ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాఘవేంద్ర రెడ్డి

ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇవ్వండి

- బుట్టా ప్రతుల్

ప్రజాశక్తి - నందవరం

ప్రజాసేవ చేసేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన తల్లి బుట్టా రేణుకను గెలిపించాలని బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ కోరారు. శుక్రవారం మండలంలోని టి.సోమల గూడూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరిస్తూ పేదలకు ప్రగతి బాటలో నిలిపే ఏకైక వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వంలో జరిగే అభివృద్ధిని వివరించారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. అలాగే నందవరంలో వైసిపి మండల అధ్యక్షులు శివా రెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రమేశప్ప గౌడ్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా ప్రతుల్

బావిలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - ఆదోని

మండలంలోని సంతేకుడ్లూరు గ్రామంలో ఏడేళ్ల బాలుడు బావిలో పడి మృతి చెందాడు. శుక్రవారం కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి.తిక్కప్ప, గ్రామ అధ్యక్షులు జి.పరమేష్ మాట్లాడారు. బావికి కంచె ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం బాలుని ప్రాణం బలిగొందన్నారు. బాలుడు చేతులు కడుక్కోవడానికి బావి దగ్గరికి వెళ్లి అదుపు తప్పి బావిలో పడడంతో మృతి చెందాడని తెలిపారు. బావికి కంచె ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నోసార్లు కెవిపిఎస్ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులకు, సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినా స్పందించలేదని చెప్పారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినా సకాలంలో స్పందించడంలో విఫలమైన పంచాయతీ సెక్రటరీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు, అధికారులు స్పందించి బావికి కంచె ఏర్పాటు చేయాలని కోరారు. లేకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి విరాళాలు సేకరించి బావికి కంచె ఏర్పాటు చేస్తామన్నారు. కెవిపిఎస్ గ్రామ కమిటీ సభ్యులు ఈరన్న, రాము, నాగరాజు, కిషోర్, బాలకృష్ణ, గాది, శ్యామ్, సిద్ధప్ప పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'తో ప్రతి నిరుపేదకూ లబ్ధి

- టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ

ప్రజాశక్తి - చిప్పగిరి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో ప్రతి నిరుపేదకూ లబ్ధి చేకూరుతుందని టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ, టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్ తెలిపారు. శుక్రవారం నేమకల్లు గ్రామంలో టిడిపి నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లిసూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు, టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేమకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

శ్రీమఠంలో ఘనంగా అక్షయ తృతీయ

- గంధలేపనంతో బృందావన దర్శనం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి మఠంలో అక్షయ తృతీయను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అక్షయ తృతీయ సందర్భంగా శ్రీమఠంలోని రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని చందన లేపనంతో అలంకరించారు. అంతకుముందు పవిత్రమైన గంధపు ముద్ద (గంధ)ను ఊరేగింపుగా గర్భాలయంలోకి తీసుకెళ్లారు. తెల్లవారుజామున పూజారులు రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూలరాములు, జయరాములు, దిగ్విజయరాముల మూర్తులకు, ఆంజనేయస్వామికి, శివలింగానికి, గ్రామ దేవత మంచాలమ్మ విగ్రహ మూర్తులను గంధలేపనంతో అలంకరించి నైవేద్య సమర్పించారు.

పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

మరోసారి బాలనాగిరెడ్డిని గెలిపించండి

- వైసిపి మహిళా నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని వైసిపి మహిళా నాయకులు ప్రియాంక రెడ్డి, అనూషారెడ్డి, కుమారి రెడ్డి, వీణారెడ్డి, మమత కోరారు. శుక్రవారం మండలంలోని సూగూరు, చిలకలడోణ గ్రామాల్లో వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిం టికీ తిరిగి ప్రచారం నిర్వ హించారు. వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధి పొందిన ప్రతి ఇంటి నుంచి ప్రతి ఒక్కరూ ఆదరించాలని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.బాలనాగిరెడ్డిని, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి - ఆలూరు

పోలింగ్ దగ్గర పడే కొద్దీ వలసలు జోరందుకుంటున్నాయి. శుక్రవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి సమక్షంలో హోళగుంద మండలం హెబ్బటం ఎంపిటిసి ఉరుకుందప్ప ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, విరుపాక్షి మంచితనం నచ్చి వైసిపిలో చేరుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం విరుపాక్షి తపన నచ్చి వైసిపిలో చేరినట్లు సుగూరు చిన్న నగేష్, ఎన్.నరసింహ స్వామి, బోయ లక్ష్మయ్య, ఎర్రిస్వామి, శేషన్న, పంపన్న చెప్పారు. వైసిపి నాయకులు బోయ నర్సప్ప, ఉప సర్పంచి కురువ గోపాల్, మల్లికార్జున, భాస్కర్ రెడ్డి, రంగస్వామి, షేక్షావలీ, శేఖర్, శీను పాల్గొన్నారు.

విరుపాక్షి సమక్షంలో పార్టీలో చేరుతున్న హెబ్బటం గ్రామస్తులు

FORMAT C-1

(DECLARATION ABOUT CRIMINAL CASES)

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. VS Union of India & Anr.)

NAME AND ADRESS OF CANDIDATE: **JAMEELA BEGUM SYED.**

D/o Syed Ismail, # 50-5-10-12, Arora Nagar, B-Camp, Kurnool - 518002.

NAME OF THE POLITICAL PARTY : **INDEPENDENT**

NAME OF THE ELECTION : **GENERAL ELECTION - 2024**

NAME OF THE COUNSTITUENCY : **137-KURNOOL ASSEMBLY COUNSITUENCY**

I **JAMEELA BEGUM SYED** a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

SI. NO.	Name of Court	Case No & dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	JFMC, KNL	CC 836/2023	Pending	U/Sec.420 IPC
2.	Excise Court, KNL	CC 2504/2022	Pending	U/Sec.420, 506 IPC
3.	Nd-Numberd in court	CC 2504/2022	Pending	U/Sec.420, 506 r/w (3)(1)(r), 3 (i), Sc, St

(B) Details about cases of convention for criminal offences

SI. NO.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punished imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

Sd/- JAMEELA BEGAM SYED
137-KURNOOL ASSEMBLY COUNSITUENCY

సాయంత్రానికి గప్‌చుప్

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో 171 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ స్థానానికి 31 మంది పోటీ పడుతుండగా, ఏడు అసెంబ్లీ స్థానాలకు 140 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇండియా వేదిక తరపున ఆరు స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో సిపిఎం అభ్యర్థులు బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి 19 మంది, కర్నూలు అసెంబ్లీకి 25 మంది, పాణ్యం అసెంబ్లీకి 14 మంది, కోడుమూరు అసెంబ్లీకి 14, ఎమ్మిగనూరు అసెంబ్లీకి 10, మంత్రాలయం అసెంబ్లీకి 8, ఆదోని అసెంబ్లీకి 10, ఆలూరు అసెంబ్లీకి 12, పత్తికొండ అసెంబ్లీకి 9 మంది బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంటు స్థానానికి 31 మంది, నంద్యాల అసెంబ్లీ 28, ఆళ్లగడ్డ అసెంబ్లీకి 18, డోన్ అసెంబ్లీకి 16, బనగానపల్లె అసెంబ్లీకి 28, నందికొట్కూరు అసెంబ్లీకి 18, శ్రీశైలం అసెంబ్లీకి 18 మంది పోటీలో ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిల నాయకులు చర్యలు మొదలు పెట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా కోట్లల్లో నగదు చేతులు మారుతోంది. ' అన్నా బాగున్నారా..ఈ నెల 13వ తేదీ ఎలక్షన్లు ఉన్నాయి.గుర్తింది కదా? తప్పకుండా అందరూ మన పార్టీకే ఓటు వేయాలి. మనోళ్లను గెలిపించుకోవాలి. ఎంత పని ఉన్నా పక్కన పెట్టి వచ్చి ఓటు వేయాలి. ప్రయాణ ఖర్చులు మేమే భరిస్తాం...ఇంతకీ నీది ఫోన్ పేనా? గూగుల్ పేనా? ఇదే నంబరే కదా..' అంటూ అన్ని నియోజకవర్గాల్లోనూ టిడిపి, వైసిపి నాయకులు వలస ఓటర్లకు వల వేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఓటూ కీలకంగా మారుతోంది. ఎన్నికల జాబితా వచ్చిన వెంటనే ఓటర్ల పేర్లను జల్లెడ పట్టారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో ఏయే ఓటర్లు ఉన్నారో ఆరా తీశారు. వారి ఫోన్ నంబర్లు తీసుకుని వారిని ఫోన్ ద్వారా సంప్రదిస్తున్నారు. తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా ప్రయాణ ఛార్జీలకు మరికొంత అదనంగా చేర్చి వారికి నగదు పంపుతున్నారు. ఇది ఇలా ఉంటే గ్రామాల్లో ఉంటున్న ఓటర్లకు టిడిపి, వైసిపి నగదు పంపిణీ మొదలు పెట్టాయి. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఈ నగదు పంపిణీ తంతు సాగుతోంది. ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకూ ముట్టచెబుతున్నారు. వార్డుల్లోని చోటా నాయకుల ద్వారా ఈ తంతు సాగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఉదయం పూటే యథేచ్ఛగా డబ్బును పంపిణీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్ స్లిప్పుల ముసుగులో ఓటర్ స్లిప్పుతో పాటు నగదును అందిస్తున్నారు.

సాయంత్రం నుంచి డ్రైడే

ఎన్నికల సందర్భంగా 48 గంటల ముందు నుంచి డ్రైడే పాటించాల్సి ఉంటుంది. శనివారం సాయంత్రం 7 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే సమయం వరకూ డ్రైడే అమల్లో ఉంటుంది. ఆ సమయంలో వైన్‌షాపులు, బార్లు మూసి వేయాల్సి ఉంటుంది. పోలింగ్ పూర్తయి ఓటింగ్ యంత్రాలన్నీ స్ట్రాంగ్ రూములకు వెళ్లే వరకూ 144 సెక్షన్ అమల్లో ఉండనుంది.

అంకితమై పని చేస్తాం.. గెలిపించండి

మొదటి పేజీ తరువాయి...

విమర్శలు ప్రతి విమర్శలు జరుగుతూ ఉంటాయని, కానీ పాణ్యం నియోజకవర్గంలో బలవంతపు రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. నిన్న మాజీ ఎంపీ, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామ పర్యటన సందర్భంగా అక్కడికి ముందుగా వెళ్లిన సిపిఎం ప్రచార రథం పైన కాటసాని వర్గీయులు తప్ప తాగిన వైసిపి దౌర్జన్య కారులు దాడి చేశారన్నారు. రాళ్లు రువ్వడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. భౌతిక దాడి చేసే ప్రయత్నం చేశారని ఆ సందర్భంగా పోలీసులకు తాము ఒకటే చెప్పామని, భౌతిక దాడులు చేస్తే ఎదురు దాడి చేయాల్సి వస్తుందని హెచ్చరించామన్నారు. ప్రచారానికి పర్మిషన్ ఉన్నా దౌర్జన్యంగా అడ్డుకునే ప్రయత్నం చేయడం అనేది రౌడీయిజంతో పరిపాలన కొనసాగించడం లాంటిదన్నారు. ఇలాంటి దౌర్జన్యాలను కబ్జాలను ఇక సాగనివ్వమని, ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలన్నారు. ఇక రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, పాణ్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం సుత్తి కొడవలి సుక్క గుర్తు ఉన్న బ్యాలెట్ నెంబర్ మూడు పక్కన బటన్ నొక్కి తనకు, పార్లమెంట్ స్థానానికి నాలుగో నెంబర్ దగ్గర బటన్ నొక్కి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు, రామన్న, సిపిఎం జిల్లా నాయకులు నగేష్, నర్సింలు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దె చెల్లించని వ్యాపారులకు నోటీసులు

ప్రజాశక్తి - ఆలూరు

పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఎల్లార్తి రోడ్డులో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో మూడేళ్లుగా అద్దె చెల్లించని వ్యాపారులకు శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డెవలప్‌మెంట్ అధికారి బి.భూపతి రావు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 6 దుకాణాల్లో వ్యాపారం చేసుకుంటూ మూడేళ్లుగా దాదాపు రూ.13 లక్షల అద్దె చెల్లించకుండా మొండిగా వ్యవహరించడంతో నోటీసులు జారీ చేశామన్నారు. ఈనెల 17లోపు పెండింగ్ అద్దె చెల్లించకపోతే పోలీసులకు ఫిర్యాదు చేసి దుకాణాలను స్వాధీనం చేసుంటామని హెచ్చరించారు.

దుకాణదారులకు నోటీసులు అందజేస్తున్న భూపతి రావు

ఘనంగా పివి.రావు జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని అంబేద్కర్ భవన్‌లో మాల మహానాడు జిల్లా గౌరవాధ్యక్షులు తలారి ఆంజనేయులు అధ్యక్షతన శుక్రవారం మాల మహానాడు వ్యవస్థాపకులు పివి.రావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అడ్వయిజర్ చంద్రయ్య, జైభీమ్ సాయి రామ్ మాట్లాడారు. దళితులను ఐక్యం చేసేందుకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడును ఏర్పాటు చేసి 1997 నుంచి మహోద్యమాన్ని నడిపి సుప్రీం కోర్టులో 2005లో వర్గీకరణ కేసును కొట్టి వేయించిన ఘనుడు కీర్తిశేషులు పివి.రావు అని కొనియాడారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అత్యంత పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో సాధారణ ఎన్నికలు – 2024 సంబంధించి పోలింగ్‌కు ముందు చివరి 72 గంటల ప్రోటోకాల్ తదితర అంశాలపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలసి కలెక్టర్ మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు ముందు చివరి 72 గంటలు అత్యంత కీలకమైందని, ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడురోజులు అత్యంత కీలకమైనవని, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతున్న నేపథ్యంలో అదనపు బ్యాలెట్ యూనిట్లు తెప్పించి కమిషన్ నిర్వహించి అన్ని నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. ఈ నెల 12న నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేస్తామన్నారు. 13వ తేదీ ఎన్నికల పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. 1350 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 335 లొకేషన్ల లోని 403 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లందరికీ సచివాలయ సిబ్బంది ద్వారా స్లిప్పులు పంపిణీ చేయిస్తున్నామన్నారు. ఈవీఎంలను తరలించే వాహనాలను జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. వేసవిని దష్టిలో ఉంచుకుని పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా షామియాలు వేయడం తోపాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు మీడియా కూడా సహకరించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో క్యూఆర్ టీమ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పోలీసు సిబ్బంది అప్రమత్తం

- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు, ఎస్పి జి.కృష్ణకాంత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు, కర్నూలు ఎస్పి జి.కృష్ణకాంత్ అన్నారు. మే13న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం వారు సంయుక్తంగా ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరులలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల దగ్గర పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించి సంబంధిత పోలీసు అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు బందోబస్తు, భద్రత ఏర్పాట్లు గురించి ఆరా తీశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాల నిఘా, వీడియో కెమెరాలు, పోలీసు బలగాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు శివన్నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, బి.సీతారామయ్య, సిఐలు, ఎస్‌ఐలు ఉన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న డిఐజి సిహెచ్.విజయరావు, ఎస్పీ కృష్ణ కాంత్

ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలుస్తాం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

ప్రజల ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, తాను నాలుగో సారి ఎమ్మెల్యే అవుతానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్డు గుండా రోడ్ షో నిర్వహించారు. అడుగడుగునా బాలనాగిరెడ్డికి నీరాజనాలు పలికారు. ఎంపిపి లవకుశ ఈరన్న, సర్పంచి అయ్యమ్మ, వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ రెడ్డి అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్.జగన్మోహన్ రెడ్డి నవరత్నాలకు అదనంగా పథకాలు మేనిఫెస్టోలో పొందుపరిచారని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు అమలు కానీ హామీలను ఇచ్చి మరోసారి మోసం చేయడానికి ప్రజల ముందుకు వచ్చారని, ఓటుతో బాబుకు, టిడిపికి బుద్ధి చెప్పాలని కోరారు. వైసిపి నాయకులు బెట్టన్న గౌడ్, మాణిక్య రాజు, హోళగుంద కోసిగయ్య, శ్రీనివాసరెడ్డి, మహంతేష్ స్వామి, జగదీష్ స్వామి, మంగమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న బండే గురు స్వామి

హోరెత్తిన టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - నందవరం

పోలింగ్‌కు మరో రెండు రోజుల మాత్రమే సమయం ఉండడంతో టిడిపి ప్రచారాన్ని హోరెత్తించింది. టిడిపి నాయకులు గ్రామగ్రామాన ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సూపర్ సిక్స్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. శుక్రవారం నందవరంలో ముగతిలో ఈరన్న గౌడ్, భార్గవ్, పూలచింత బండే గురు స్వామి, షరీఫ్, కనకవీడులో రఘుమూర్తి, మాడికాయల రాజు, డబ్బా ఈరన్న, మిట్ట సోమాపురంలో వీరేష్, నది కైరవాడిలో వీరేష్, వీరారెడ్డి, బజారి, టి.సోమాలగూడూరులో వెంకటరామిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్ర, పొనకలదిన్నెలో శాంతమ్మ, లక్ష్మీకాంత్, హాలహర్విలో రైస్ మిల్ నారాయణ రెడ్డి, దావీదులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

48 గంటల ముందే ప్రచారం ఆపేయాలి

- ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు రాజకీయ ప్రచారాలు ఆపేయాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి నియోజకవర్గంలో ప్రచారాల కోసం వచ్చిన నాయకులు ఈనెల 11న సాయంత్రం 5 గంటల్లోపు ప్రచారం ముగించుకొని వెళ్లిపోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి ఉదయం 5 గంటల్లోపు ఏజెంట్లు హాజరు కావాలన్నారు. ఏజెంట్ సమక్షంలోనే మాక్ పోల్ నిర్వహిస్తామన్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. తహశీల్దార్ హసీనా సుల్తానా, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డిఎల్‌పిఒ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివ నారాయణ శర్మ

మోసపు వాగ్దానాలు నమ్మవద్దు

- వైసిపి నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మండల కన్వీనర్ జూటూరు మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

మోసపు వాగ్దానాలను నమ్మవద్దని వైసిపి నాయకులు కోరారు. శుక్రవారం కాజీపురం కొట్టాల గ్రామంలో వైసిపి మేనిఫెస్టోలో ఉన్న పథకాల గురించి ప్రజలకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి నియోజకవర్గ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య మాట్లాడారు. ప్రజలకు మోసపు వాగ్దానాలను చెప్పి ఆపై మోసం చేసే వ్యక్తిత్వం ఉన్న వారు ఎవరంటే చంద్రబాబు నాయుడని విమర్శించారు. అందుకే మళ్లీ మోసపోకుండా ప్రజలకు మంచి చేసే జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కోనంకి మోహన్, లాలూ స్వామి, లింగన్న, గుర్రం దేవేంద్రప్ప, నారాయణ స్వామి, గుమ్మనూరు శీను, సూరి పాల్గొన్నారు. నేమకల్లు గ్రామంలో సర్పంచి ప్రేమ్‌కుమార్, కో కన్వీనర్ సత్తిరెడ్డి, సచివాలయ కన్వీనర్ సంగాల గిరి ఆధ్వర్యంలో 'మేం సిద్ధం.. మా పోలింగ్ బూత్ సిద్ధం'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి మేనిఫెస్టోను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కాజీపురం కొట్టాలలో మాట్లాడుతున్న నాయకులు

టిడిపితోనే ముస్లింల సంక్షేమం

- ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో రైతులకు కష్టాలు
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

టిడిపితోనే ముస్లింల సంక్షేమం సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో వైసిపి ప్రభుత్వం రైతులను కష్టాలపాలు చేస్తోందని విమర్శించారు. శుక్రవారం మండలంలోని చిన్నమర్రివీడు, పెద్దమర్రివీడు గ్రామాల్లో రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో వైసిపి ప్రభుత్వం రైతుల భూములపై హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

ముస్లింలతో భేటీ

గోనెగండ్లలోరి మక్కా మజీద్, జామియా మజీద్ దగ్గర నమాజు తర్వాత ముస్లింలను కలిసి టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడారు. ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట వేసేది టిడిపి మాత్రమేనని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ముస్లింల కోసం రంజాన్ తోఫా, పేద ముస్లిం అమ్మాయిల నిఖా కోసం షాదీముబారక్ పథకాలను కొనసాగించామని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసి ముస్లింల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బస్తిపాటి నాగరాజును గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేస్తే ముస్లింల సంక్షేమ పథకాలన్నీ యథావిధిగా కొనసాగించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మాజీ సర్పంచి రహమతుల్లా, నజీర్ సాహెబ్, బేతాళ బడేసా, ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, షేక్షావలీ, రంగస్వామి నాయుడు, భారతం రహమతుల్లా, నూర, మదీనా ఫక్రుద్దీన్, చంద్రశేఖర్, పెద్దమర్రివీడు అబ్దుల్, నాగరాజు, ప్రభుదాసు, చిన్నమర్రివీడు శ్రీను, రాంభూపాల్ నాయుడు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

FORMAT C-1

Declaration about Criminal Cases

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.)

Name of the Address of Candidate: **SHAIK JELANI BASHA** S/o (Late) SHAIK HUSSAIN PEERAN, Aged 49 Years, resident of Flat.No.103-1, Laxmi Regency, Near Srinivasa Theater, Old Edgah, Kallur, Kurnool Town Kurnool District, A.P.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **137-KURNOOL ASSEMBLY CONSTITUENCY.**

I, SHAIK JELANI BASHA a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

(a)	(b)	(c)
FIR No. with name and address of Police Station concerned	Case No. with Name of the Court	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.)
FIR No.164/2021 of Kurnool IV Town PS, Knl	C.C No.205/2023 of Judicial I class Magistrate, Kurnool	420,406,188 r/w 34 IPC
FIR No.167/2021 of Kurnool IV Town PS, Knl	CC No.4696/2022 of Judicial I class Magistrate, Kurnool	Sec.304-A IPC
FIR No.94/2024 of Kurnool IV Town PS, Knl	New case CC No. pending of Judicial I class Magistrate, Kurnool	Sec. 420,409, 467, 471, r/w 34 IPC

Sd/- SHAIK JELANI BASHA
137-KURNOOL ASSEMBLY CONSTITUENCY.

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **KATEPOGU JAYANNA,** S/o. K. Nagaseshulu, resident of H.No. 25-150G/20, ABM Palem, Indira Nagar, **NANDIKOTKUR,** Nandyal Dist. Andhra Pradesh State,

Name of Political Party : **INDEPENDENT**

Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**

Name of the Constituency : **136, Nandikotkur Assembly Constituency (SC)**

I, **KATEPOGU JAYANNA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

a)	FIR No. with name and address of Police Station concerned	Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS	Not Applicable	Not Applicable
b)	Case No. with Name of the Court	Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS 2) Cr. No. 266/2020 u/s 34(A) APE Act of Brahmanakotkur PS, Vide CC No. 674/2021 Judicial First Class Magistrate, Nandikotkur	Not Applicable	Not Applicable
c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)	Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS 2) Cr. No. 266/2020 u/s 34(A) APE Act of Brahmanakotkur PS, Vide CC No. 674/2021 Judicial First Class Magistrate, Nandikotkur	Not Applicable	Not Applicable
d)	Brief description of offence	Hurt Case, Liquor Case,	Not Applicable	Not Applicable

Sd/ KATEPOGU JAYANNA
136, Nandikotkur Assembly Constituency (SC)

ప్రజలకు అందుబాటులో ఉంటా

కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిస్తే తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని కోడుమూరు కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఈ మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కోడుమూరు మండలంలోని లద్దగిరి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్నటువంటి తాగు సాగునీటికి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదాలతో పాటు విభజన హామీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

టిడిపి పాలనలోనే మహిళల అభివృద్ధి : బిసి క్షీరా రెడ్డి

ప్రజాశక్తి-బనగానపల్లె

టిడిపి పాలనలోనే మహిళల అభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి కోడలు బీసీ క్షీరా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీసీ క్షీరా రెడ్డి, మాధవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని, ఎంపీ బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొలిమిగుండ్ల : తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయం, తిమ్మనాయని పేట లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడం ఖాయమని బీసీ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలంలోనితిమ్మానాయని పేట గ్రామం, సంజామల మండలంలోని ఆకుమల్లలో ఆమె ఎన్నికల ప్రచారంచేశారు. 13న జరిగే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేగా బిసి జనార్దన్ రెడ్డిని, ఎంపీగా బైరెడ్డి శబరిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు శివరామిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బిసి క్షీరారెడ్డి

మళ్లీ సిఎంగా జగనన్నను ఆశీర్వదించండి

ఇంటింటి ప్రచారంలో ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు మండలం బసవపురం, తులశాపురం గ్రామాలలో కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బివై. రామయ్యను అధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నకు కానుకగా అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో పెద్దమద్దిలేటి, నడిపి మద్దిలేటి, చిన్న మద్దిలేటి, వెంకట్ రాముడు, కేశన్న, రామానుజనేయులు, సుంకన్న,ఈశ్వరయ్య, హనుమంత రాజు, సుంకన్న, శ్రీనివాసులు, శివన్న, మధుసూదన్, కురువ మధు, స్వామి, అయ్యస్వామి, దస్తగిరి, తిరుమలేష్, సంజన్న, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-తుగ్గలి

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి కోడలు రమ్య రెడ్డి అన్నారు. శుక్రవారం రాతన, చేన్నంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఆమె చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆమె మాట్లాడుతూ సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా అవడానికి ప్రజలందరూ ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేశామని వివరించారు. ముఖ్యంగా విద్యా వైద్యం అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం కింద అనేక అభివృద్ధి పనులను పాఠశాలల్లో, ఆసుపత్రులలో చేశారన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో జరిగిన అవినీతి, అక్రమాలు, ప్రస్తుత వాలంటరీ వ్యవస్థతో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆలోచించి ఈనెల 13న జరుగుతున్న ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆర్‌వి.మోహన్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి ,చాంద్‌బాషా, రంగనాథ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వడ్డే వెంకటరాముడు, హుస్సేన్‌పీరా, సుంకన్న, రంజాన్, సుభాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తాం ఆదరించండి

ఓటమి భయంతో జగన్ తట్టాబుట్ట సర్దుకుంటున్నారు

- నాగరాజు, బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కు అర్థమైందని , అందుకే తట్టా , బుట్ట సర్దుకుంటున్నాడని కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, దస్తగిరి అన్నారు. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని మామిదలపాడు, మెనుదొడ్డి, పులకుర్తిగ్రామాల్లో కోడుమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరితో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ పోలింగ్ తర్వాత లండన్ వెళ్లేందుకు సిబిఐ కోర్టును జగన్ అనుమతి కోరారని, ఎన్నికల తరువాత ఇక ఆయన లండన్ కే పరిమితమవుతారన్నారు. ల్యాండ్ యాక్ట్ పేరు ప్రజల ఆస్తులను కాజేసేందుకు జగన్ పన్నాగం పన్నాడని, పొరపాటున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే మన ఆస్తులను కోల్పోయి ఆ ఫ్యాన్ కే ఉరి వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మన ఆస్తులు మన దగ్గరే సురక్షితంగా ఉండాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇక వైసిపి అవినీతి పాలనలో కర్నూలు జిల్లాలోని గ్రామాలు కనీస మౌలిక సదుపాయాల కు నోచుకోక అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. తాను ఎంపిగా గెలిచిన తరవాత గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు...

మాట్లాడుతున్న భూమా విఖ్యాత్‌రెడ్డి

టిడిపితోనే సంక్షేమం అభివృద్ధి : భూమా విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి - చాగలమర్రి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం రెండు జరుగుతాయని ఆళ్లగడ్డ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం మండలంలోని మళ్లీవేముల గొట్లూరు రాజోలి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం ప్రచారాన్ని నిర్వహించారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలకు రెండు ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాగ్యమ్మ అన్నపురెడ్డి జమాల్ రెడ్డి మండల కన్వీనర్ నరసింహారెడ్డి బ్రహ్మానందరెడ్డి ఓబయ్య నర్సిరెడ్డి ప్రతాపరెడ్డి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అందరికి అండగా నిలబడే టిజి భరత్‌ను గెలిపించండి

ప్రముఖ వ్యాఖ్యాత బిఆర్ సిరాజ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వమని ప్రముఖ వ్యాఖ్యాత బిఆర్ సిరాజ్ అన్నారు. కులం, మతం చూసి ఓటు వేయడం మూర్ఖత్వమని ఆయన ముస్లిం సోదరులతో చెప్పారు. గురువారం రాత్రి కర్నూలు నగరం పాతబస్తిలోని జమ్మిచెట్టు వద్ద ఓ ముస్లిం సోదరా నీ గమ్యం ఎటు అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ కర్నూలు ప్రజలకు కష్టాలు వస్తే నేనున్నానంటూ ఆదుకునే మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి టిజి భరత్ అన్నారు. కష్టాల్లో తోడుగా ఉండి మంచి సమాజాన్ని నిర్మించే సరైన వ్యక్తిని ప్రజలు ఎన్నుకోవాలన్నారు. బిజెపి సాకు చూపుతూ టిజి భరత్‌కు ఓటు వేయొద్దంటూ వైసిపి నేతలు ప్రచారం చేయడం తప్పన్నారు. తాను ఇప్పటిదాకా ఎంతో మంది వైసిపి అభ్యర్థుల తరుపున సభల్లో పాల్గొన్నట్లు చెప్పారు. అయితే మొట్ట మొదటిసారి టిడిపి అభ్యర్థి టి.జి భరత్ తరుపున మాట్లాడేందుకు వచ్చినట్లు చెప్పారు. తనను ఈ కార్యక్రమానికి రావొద్దంటూ ఎంతో మంది బెదిరింపు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు పెట్టారన్నారు. తాను ఎంచుకున్న వ్యక్తి సరైన వ్యక్తి కావడంతోనే ధైర్యంగా అడుగేసి కర్నూలుకు వచ్చినట్లు సిరాజ్ పేర్కొన్నారు. టిజి కుటుంబం ఎప్పుడూ ముస్లింలను శత్రువులుగా భావించలేదన్నారు. ఒక్క ముస్లిం కుటుంబానికి కూడా కీడు తలపెట్టలేదన్నారు. ఎమ్మెల్యేగా టిజి భరత్ గెలిచిన తర్వాత ముస్లింలకు అన్యాయం జరిగితే నేరుగా తనకు ఫోన్ చేయండని ఆయన ముస్లింలకు చెప్పారు. మంచి చేసేందుకు రాజకీయాల్లో ఉన్న టి.జి భరత్‌ను గెలిపించాలని ఆయన ముస్లిం సోదర, సోదరీమణులను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్లపై వైసిపి నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజలు వీటిని నమ్మొద్దని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ ఐదేళ్ల జీవితం బాగుండాలంటే తనలాంటి సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, బూత్ ఇంచార్జీలు, భారీగా ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రముఖ వ్యాఖ్యాత బిఆర్ సిరాజ్

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కిషోర్

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ తెలిపారు. శుక్రవారం ఆస్పరిలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అంతకుముందు సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి బాణసంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని, రూ.10 ఇచ్చి రూ.100 వసూలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గంలో వేదవతి, నగరడోన రిజర్వాయర్లను పూర్తి చేసి తాగు, సాగునీరు అందించి సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జింకల పార్కు ఏర్పాటు చేసి రైతుల పంటలకు భరోసా కల్పిస్తామన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. సిఐటియు, రైతు సంఘం మండల అధ్యక్షులు రామాంజనేయులు, మధు రెడ్డి, రవి పాల్గొన్నారు.

హామీ ఇవ్వకుండానే

రూ.351 కోట్లతో ఇంటింటికి త్వరలో తాగునీరు

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రజల కష్టాలు చూసిన స్థానికుడిగా హామీ ఇవ్వకుండానే రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా త్వరలో ఇంటింటికి తాగునీరు తీసుకువస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ప్యాపిలి పట్టణం, మండలంలోని జలదుర్గం, రామకృష్ణాపురం గ్రామాలలో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ ఇప్పటికే తొలి దశలో బేతంచెర్ల మండలానికి తాగునీరిస్తున్నట్లు స్పష్టం చేశారు. మోసపూరిత హామీలు, అమలు సాధ్యం కాని వాగ్దానాలే టీడీపీ నైజమన్నారు. తీరా నమ్మిన ప్రజలు ఓటేసి గెలిపిస్తే తర్వాత హామీలన్నీ గాలికొదలడంలో చంద్రబాబు ఆరితేరిపోయారన్నారు. కూటమి డోన్ అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి కూడా చంద్రబాబునే అనుసరిస్తున్నారన్నారు. జలదుర్గం గ్రామాన్ని మండలం చేస్తామనడమే అందుకు నిదర్శనమన్నారు. గ్రామాలను మండలాలుగా చేయడం మొదలుపెడితే రాష్ట్రవ్యాప్తంగా చాలా గ్రామాలను చేయాలన్నారు. ఆఖరి విడత చేయూత, పింఛన్లు ఇంటికి అందించకుండా చంద్రబాబు అడ్డుపడ్డారన్నారు. జలదుర్గం గ్రామంలోని చెరువును రాబోయే తమ ప్రభుత్వంలో నీరు నింపి అభివృద్ధి చేస్తామన్నారు. జలదుర్గం నుంచి నేరేడుజర్ల గ్రామానికి వేయాల్సిన రహదారిని కూడా వచ్చే తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. జలదుర్గంలో కట్టిన షాదీఖానా భవనం ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే మరొకటి లేదన్నారు. అభివృద్ధి చేతకాని డోన్ కూటమి అభ్యర్థి డోన్ అడ్డా చెప్పుకోవడం విడ్డూరమన్నారు. అసలు కోట్ల స్థానికత ఏదో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. సోమవారం జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ వైసిపిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటీసీ శ్రీరామ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, మాజీ జడ్పిటీసీ దిలీప్ చక్రవర్తి, జెసిఎస్ కన్వీనర్ బోరా మల్లి కార్జున రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రసూల్, సర్పంచ్ దస్తగిరి, ఉప సర్పంచ్ జమాల్ బాషా, కొండారెడ్డి, జయరామయ్య, శ్రీనివాసులు, జమాల్ సాహెబ్, గవ్వల నాగరాజు, దామోదర్, బాలు, శేషు, పెద్దన్న, ధనుంజయ, శెట్టి, సర్పంచ్ లక్ష్మీదేవి, బోరా మల్లి, పోదొడ్డి కృష్ణమూర్తి, ఉప సర్పంచి భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రాము, బాలయ్య, మస్తాన్, ప్రభాకర్ రెడ్డి, నిజాం, జింకల అంజి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో పిఎన్ఎం కళాకారుల ప్రచారం

ప్రజాశక్తి - గడివేముల

ఇండియా వేదిక తరపున సిపిఎం పాణ్యం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ను, నంద్యాల ఎంపీ కాంగ్రెస పార్టీ అభ్యర్థి లక్ష్మీ నరసింహయాదవ్‌లను గెలిపించాలని కోరుతూ శుక్రవారం గడివేముల మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి కళాకారులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రత్నమయ్య, రణధీర్, నరసింహ నాయక్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో పిఎన్ఎం కళాకారులు పాణ్యం ఎమ్మెల్యే సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి పాణ్యం సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలు, మారెన్న, రామ్ నాయక్, మళ్లీ, గంగులు, ఎల్ల స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, కళాకారులు వెంకటయ్య, తులసి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న పిఎన్ఎం కళాకారులు

ప్రజలందరి ఆదాయం పెంచుతా : టిజి.భరత్

శ్రీనివాసా క్లాత్ మార్కెట్, షరాఫ్ బజార్‌లో టిజి. భరత్ భరోసా యాత్ర

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రజలందరి ఆదాయం పెంచుతానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టిజి.భరత్ అన్నారు. నగరంలోని శ్రీనివాసా క్లాత్ మార్కెట్, షరాఫ్ బజార్‌లో టిజి. భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో ఆయన కుమారుడు టిజి విభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ ప్రతి దుకాణానికి వెళ్లి వ్యాపారులను కలిసి తనకు ఓటు వేయాలని కోరారు. ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోతోపాటు బ్యాలెట్ పేపర్ అందించారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గడిచిన పదేళ్లలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నానని.. ఒక్క అవకాశం ఇస్తే కర్నూలు రూపు రేఖలే మార్చేస్తానని అన్నారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఒక్క పరిశ్రమ వచ్చినా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని.. అన్ని రంగాలు అభివృద్ధిలో ముందుకు వెళతాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే తనను గెలిపిస్తే.. సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి చేస్తానన్నారు. ఐదేళ్లలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏవి రాష్ట్రానికి రాలేదన్నారు. ఎల్లుండి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిజి భరత్

బరిలో 18 మంది మహిళలు

- ప్రధాన పార్టీల నుంచి ఐదుగురు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల బరిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 18 మహిళలు పోటీ పడుతున్నారు. ప్రధాన పార్టీల నుంచి ఐదుగురు బరిలోకి దిగారు...

ఎన్నికల సమరంలో పురుష అభ్యర్థులకు ధీటుగా మహిళలు కూడా పోటీ పడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు, 14 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 278 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా ఉండగా 18 మంది మహిళలు బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీల నుంచి ఐదుగురు మహిళలు బరిలో నిలిచారు. నంద్యాల ఎంపీ స్థానానికి ఒకరు, ఆళ్లగడ్డ, ఎమ్మిగనూరు, పత్తికొండ, పాణ్యం అసెంబ్లీ స్థానాలకు ఒక్కొక్కరు చొప్పున పోటీలో ఉన్నారు. పార్టీల పరంగా చూస్తే టిడిపి నుంచి ఒకరు పార్లమెంట్ స్థానానికి, ఇద్దరు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్నారు. వైసిపి నుంచి ఇద్దరు అసెంబ్లీ స్థానాలకు పోటీ పడుతున్నారు. అయితే జిల్లాల్లో ఎక్కడా ఇద్దరు మహిళల మధ్య పోటీ లేకపోవడం విశేషం. నంద్యాల ఎంపీ స్థానానికి టిడిపి తరపున బైరెడ్డి శబరి బరిలో ఉన్నారు. ఆమె మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె. బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలిగా ఉన్న ఆమె ఎన్నికల ముందు టిడిపిలో చేరారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానానికి టిడిపి తరపున భూమాఅఖిల ప్రియ బరిలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన గంగుల ప్రభాకర్‌రెడ్డిపై వైసిపి అభ్యర్థి శోభానాగిరెడ్డి 17,928 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదే సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఆమె కుమార్తె భూమా అఖిలప్రియ వైసిపి నుంచి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2016లో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి వైసిపి తరపున బుట్టా రేణుక బరిలో ఉన్నారు. ఆమె 2014 ఎన్నికల్లో వైసిపి తరపున కర్నూలు పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలుపొందారు. పత్తికొండ అసెంబ్లీ స్థానానికి వైసిపి తరపున కంగాటి శ్రీదేవి బరిలో ఉన్నారు. ఆమె 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. పాణ్యం అసెంబ్లీ స్థానానికి టిడిపి తరపున గౌరు చరిత రెడ్డి బరిలో ఉన్నారు. ఆమె 2014 ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గం నుంచి వైసిపి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఇలా..

రిజిస్ట్రర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 13 మంది బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్‌కు జై మహాభారత్ పార్టీ నుంచి జి.సుగుణమ్మ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి వి.చాందినీ రెడ్డి బరిలో ఉన్నారు. కర్నూలు అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా జమీల బేగం సయ్యద్, బి.ఫసిహానాజ్, ఆదోని అసెంబ్లీకి బిఎస్‌పి తరపున ఎ.ఆసియా భాను, ఎమ్మిగనూరు అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా పి.విజయలక్ష్మి, పాణ్యం అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా జె.సీతమ్మ బరిలో ఉన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీకి బిఎస్‌పి తరపున వి.హన్నమ్మ, స్వతంత్ర అభ్యర్థిగా ఆర్ల పద్మజ, బనగానపల్లె అసెంబ్లీకి జై భారత్ పార్టీ తరపున జి.సుగుణమ్మ, కోడుమూరు అసెంబ్లీకి అన్న వైఎస్ఆర్ పార్టీ తరపున అందె మీనా కుమారి, స్వతంత్ర అభ్యర్థిగా ఇ.బేబీ రాధ, శ్రీశైలం నియోజకవర్గానికి జై భీంరావ్ భారత్ పార్టీ తరపున మేడిగ సుస్మిత బరిలో ఉన్నారు.

టిడిపి నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

టిడిపి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత

టిడిపి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ

వైసిపి పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి

వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెస్తాం : హుస్సేన్ బాషా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఈ ఎన్నికల్లో ఆళ్లగడ్డలో గెలిచి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. టిడిపికి ఓటేసినా.. వైసిపికి ఓటు వేసినా బిజెపికి వేసినట్టేనన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపితో కలిసి టిడిపి.. వైకాపాలు రాష్టానికి తీవ్ర అన్యాయం చేసాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని, ఉచితంగా గ్యాస్ సిలిండర్‌లు ఇస్తామని, మహిళ మణులందరకి దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అకౌంట్‌లో సంవత్సరానికి లక్ష రూపాయలు జమ చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిరివెళ్ల మండలం అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహుడు, రుద్రవరం మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి వేస్లీ, డీసీసీ కార్యదర్శులు మహబూబ్ భాష, నజీర్ భాష, సిరివెళ్ల కన్వీనర్ సలీం బాష, ఉయ్యాలవాడ మండలం అధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బరగొడ్ల హుస్సేన్ బాషా

మీ ఆడబిడ్డను ఆదరించండి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

'మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించాల'ని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎంటి కాలనీ నాగప్పలకట్ట దగ్గర, 22, 23, 24, 24వ వార్డుల్లో, మిలిటరీ కాలనీ తారు రోడ్డు పక్కన 26, 27, 29వ వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల గురించి ఆలోచించే మనసున్న మహారాజు అని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఈనెల 13న జరగబోయే పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుట్టా రేణుక

ఇల్లూరు కొత్తపేట మాజీ సర్పంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో ఇల్లూరు కొత్తపేట మాజీ సర్పంచి వెంకట సుబ్బారెడ్డి శుక్రవారం వైసీపీలో చేరారు. ఇల్లూరు కొత్తపేట మాజీ సర్పంచి, టిడిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి , వెంకటరామిరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, రహమతుల్లా, కుమ్మరి మురళి, నరేష్ రెడ్డి ,పుల్లయ్య ,ఎరుకలి బాలరాజు, బాలన్న, చాకలి పెద్దరాయుడు, దాసు, ఓబులేసు, శేఖర్, భాస్కర్, హరీష్ తదితర 20 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు కొత్తపేట గ్రామ సర్పంచ్ రమణ, కాటసాని రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన బిసి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి

వైసిపి అభ్యర్థులను మరొకసారి గెలిపించండి

కొలిమిగుండ్ల : రానున్న ఎన్నికల్లో మరొకసారి వైసిపి అభ్యర్థులను గెలిపించి సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించుకుందామని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలాయపల్లె, పెట్టికోట, పెద్దవింతుల, కమ్మవారిపల్లె, చెన్నెంపల్లె గ్రామాలలో మాజీ జెడ్పిటిసి ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి, కాటసాని శివప్రసాద్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డితో కలిసి ఎర్రబోతుల పాపిరెడ్డి ఇంటింటి ప్రచార నిర్వహించారు అన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డికి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ అంబటి రామ సులోచనమ్మ, ఎంపీపీ నాగవేణి, అంబటి శారదమ్మ, అంబటి ప్రమీల రాణి, శ్రీవిద్య రెడ్డి, నాయకులు కొప్పుల నారాయణరెడ్డి, నీలం సంజీవ కుమార్ రెడ్డి, సర్పంచ్ కొండయ్య, వైసిపి నాయకులు నాగేశ్వరరావు, రావి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దేశానికి ఇండియా వేదిక అవసరం

- విద్యా,ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి

- ప్రజల అవసరాలకు ప్రత్యేక ప్రాధాన్యత

- ప్రజాశక్తితో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

'దేశానికి ఇండియా వేదిక అధికారంలోకి రావడం ఎంతో అవసరం ఉంది. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలరాస్తున్నారు. మైనార్టీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లను ఎత్తివేయాలని చూస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతున్నాయి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇండియా వేదిక తరుపున పోటీ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి' అని నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి జె. లక్ష్మి నరసింహ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాశక్తి ముఖాముఖితో ఆయన మాట్లాడారు.

మీ గెలుపుకు సహకరించే అవకాశాలు ఏమిటి?

లక్ష్మీనరసింహ: బిజెపితో టిడిపి, జనసేన పార్టీలు ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుంటే, వైసిపి పరోక్షంగా బిజెపికి అన్నివిధాలుగా సహకరిస్తుంది. సిఎఎ, ఎన్ఆర్‌సిలకు పార్లమెంట్‌లో వైసిపి ఎంపీలు మద్దత్తు ఇచ్చారు. బిజెపికి జగన్ మోహన్ రెడ్డి బానిస అయ్యారు. మైనార్టీల పట్ల జగన్ మోహన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. బిసిల కు రాజకీయంగా ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతంకు తగ్గించారు. దీని వలన అనేక మంది బిసిలు స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయ్యారు. నేను బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల సమస్యల పైన, మెడికల్ సీట్లు విషయంలో జరిగిన అన్యాయం పైన, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ఆందోళన లు, రైతన్న ల సమస్యలపైన, ఎన్ఆర్‌సి, సిఎఎకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. అల్ప సంఖ్యాక వర్గాలకు అండగా నిలబడి కార్యక్రమాలు చేశాం. నిత్యం ప్రజల్లో ఉన్నాను.పోచాను ప్రజలు ఎంపీ గా గెలిపిస్తే పార్లమెంట్ లో నంద్యాల గురించి ప్రజల సమస్యలు గురించి మాట్లాడలేదు.. బైరెడ్డిశబరి బిజెపి అధ్యక్షురాలుగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం వారిదే.. నంద్యాలకు ఒక్క పైసా తెప్పించలేదు.. ఇప్పుడు ఆమె టిడిపి తరుపున పోటీ చేస్తున్నారు. కేవలం వాళ్లకు పదవులు తప్ప.. ప్రజాసమస్యలు పట్టవు.. అందుకే నన్ను ప్రజలు ఎన్నుకోవాలని కోరుతున్నాను. ప్రజల్లో ఉన్నాను కాబట్టి గెలిచే అవకాశాలు ఉన్నాయి.

మీకే ఎందుకు ఓటు వేయాలి?

లక్ష్మీనరసింహ: నిత్యం ప్రజల్లో ఉన్నాను.. విద్యార్థి ఉద్యమం లోను, తరువాత ప్రజాసమస్యలను ఎండగడుతున్నాను. ప్రత్యేక హోదా కావాలన్న, నంద్యాల జిల్లాకు పరిశ్రమలు, విద్యా, వైద్యం మెరుగు పడాలన్న చట్ట సభల్లో ప్రజా గొంతుక కావాలి.. ఆ గొంతుక నేను అవుతాను. సమస్యలపైన గలమేత్తుతా.. అందుకే ఓటు నాకే వేయాలని ప్రజలను కోరుతున్నాను.

స్థానిక సమస్యలు ఏమి పరిష్కరిస్తారు?

లక్ష్మీనరసింహ: సమస్యపైన అవగాహన ఉన్నవాన్ని, ప్రజల సమస్యలు తెలిసిన వాన్ని, వచ్చేది కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గంధీ ప్రధాని అవుతారు.. జిల్లాకు బుందెలుఖండు తరహా ప్యాకేజి వస్తే పరిశ్రమలు వస్తాయి.. విద్యా, ఉపాధి అవకాశలు మెండుగా ఉంటాయి.. వీటి పైన పక్కా ప్రణాళిక ఉంది. అలాగే నంద్యాల లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం అత్యవసరం.. అలాగే తాగు, సాగు నీటి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తా... పీజీ కళాశాల ఏర్పాటు, నంద్యాల జిల్లా కేంద్రంలో బాలికలకు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు పక్కా భవనాలు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ఉద్యోగం చేసే మహిళలకు సావిత్రిబాయి పూలే పేరుమీద వసతి గృహం నిర్మిస్తాం. ఇలా సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తాను.

వైసిపి, బిజెపిలను ఓడించండి

- భారీ ర్యాలీ నిర్వహించిన ఇండియా వేదిక నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రానికి ద్రోహం చేసిన వైసిపి, బిజెపిలను ఓడించాలని, కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్, పోలీసు కంట్రోల్ రూమ్, భీమాస్ సర్కిల్, పాత బస్టాండ్ మీదుగా జైన్ టెంపుల్ మీదుగా పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని అభివృద్ధిని పాలకులు విస్మరించారన్నారు. చెంతనే తుంగభద్ర నది ప్రవహిస్తున్నా ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయలేని దీనస్థితిలో ఉన్నారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయించి చెరువులకు నీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. ఆదోని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది తానేనని, కచ్చితంగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ పార్థసారథిల వ్యక్తిగత దూషణలతో ప్రజలు విసిగెత్తిపోయారని తెలిపారు. వారిద్దరికీ ఓటర్లు తగ్గిన గుణపాఠం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, దిలీప్ ఢోకా, దేవిశెట్టి వీరేష్, మారుతి, ఉమ్మి యూసుఫ్, సాయినాథ్, రామకృష్ణారెడ్డి, హుస్సేనప్ప యాదవ్, సిపిఎం నాయకులు ఈరన్న, పిఎస్.గోపాల్, తిప్పన, వీరేష్, వెంకటేష్, రవి, శ్రీనివాసులు, నాగరాజు, సిపిఐ నాయకులు అజయ్ బాబు, కల్లుబావి రాజు, సుదర్శన్, లక్ష్మీనారాయణ, కుమారస్వామి, షేక్షావలీ, విజయ్ ఉన్నారు.

ర్యాలీలో మాట్లాడుతున్న రమేష్ యాదవ్

కుట్రలు, కుతంత్రాలతో పేదల కడుపు కొట్టారు

- వైసిపి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి- దేవనకొండ

సంక్షేమ పథకాల నిధులు జమ చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా ఎన్‌డిఎ కూటమి ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి అడ్డుకుని పేదల కడుపు కొట్టారని వైసిపి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి ఫామ్ హౌస్‌లో వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం పథకాలు అందిస్తూ ప్రజల వద్దకే పాలన అందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఆచరణకు దూరంగా ఉందని తెలిపారు. టిడిపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అనంతరం వైసిపి తెర్నేకల్ నాయకుల ఆధ్వర్యంలో వారికి పూలవర్షం, బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు. ప్రధాన రహదారుల గుండా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. టిడిపికి ఓటు వేస్తే పేదలు నష్టపోతారన్నారు.

ప్రజలకు అభివాదం తెలుపుతున్న విరుపాక్షి

ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు, ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, ఎంపిపి భర్త లుముంబా, సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి సీనియర్ నాయకులు కొత్తకాపు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచి రాజన్న, వైసిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, ప్రతాప్, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, చాప వీరన్న, సత్యరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

రాయలసీమ ద్రోహి జగన్

- బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పిచ్చితుగ్లక్‌ను తలపిస్తోందని, కెసి కెనాల్ క్రింద రైతులు పంట సాగు చేసుకుంటే సాగునీరు ఇవ్వలేమని నంద్యాల జిల్లా కలెక్టర్ ద్వారా నోటీసులు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని, రాయలసీమకు సాగు, తాగు నీరు అందించలేని ద్రోహి అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, నంద్యాల ప్రాంత సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంపీగా బైరెడ్డి శబరిని, ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాలీశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - రుద్రవరం : మండలం చిన్న కంబలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గౌస్ పీరా, వీరి అనుచరవర్గం టిడిపి నాయకుడు జంగా పుల్లారెడ్డి, జంగా వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకుడు జంగా రాజశేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ్‌వాది పార్టీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - బనగానపల్లె : సమాజ్‌వాది పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నంద్యాల పార్లమెంటు అభ్యర్థి సిద్ధపు పాండురంగ యాదవ్ విస్తృత ప్రచారం నిర్వహించారు . శుక్రవారం మండలంలోని నందవరం, చెరువు పల్లె, బీరవోలు ,రామతీర్థం గ్రామాలలో సమాజ్వాది పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిద్ధపు పాండురంగ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలలో సైకిల్ పంపు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్, ప్రతాప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యం

- ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి
- నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా మీద మొదటి సంతకం చేయడంతో పాటు రైతులకు 2 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నంద్యాల ఎంపీ అభ్యర్థి జే.లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం నంధ్యాల పట్టణంలో శ్రీనివాస్ నగర్ నూనెపల్లి సలీం నగర్, దానియేలుపురం ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి ఈ 5 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా రాయలసీమకు కావలసిన ప్రత్యేక ప్యాకేజి కానీ, ప్రత్యేక హెూదా విషయంలో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు జరుగుతున్న అన్యాయలపై, మహిళాలపై జరుగుతున్న దాడులపై ఏ రోజు పార్లమెంట్లో మాట్లాడలేని అన్నారు. ఎంపీ పోచా అతని వ్యాపార సామ్రాజ్యన్ని అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధమాయ్యాడు తప్పా ప్రజల అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. నంద్యాల ఎంపీగా తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ నుండి నంద్యాల పార్లమెంట్‌లో 1 ఎంపీ స్థానం, మూడు ఎమ్మెల్యే స్థానాలు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చింతల మోహన్ రావు, దాసరి చింతలయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మీ నరసింహ యాదవ్

కాంగ్రెస్ అభ్యర్థి ఆర్థర్‌ను గెలిపించాలి : సిపిఎం

నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు నుండి ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్న తోగూరు ఆర్థర్ హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు, నాయకులు పకీరి సాహెబ్, గోపాలకృష్ణ, కొంగర వెంకటేశ్వర్లు తదితరులు శుక్రవారం మండలంలోని మల్యాల, అల్లూరు, కొనేటమ్మ పల్లె, వడ్డెమాను గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని, నమూనా ఈవీఎంలో 3 నంబర్‌పై బటన్ నొక్కాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి : సిపిఐ

ఆళ్లగడ్డ : ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఆళ్లగడ్డ కార్యదర్శి కే భాస్కర్ ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపిని ఓడించాలన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులైన నంద్యాల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి హుస్సేన్ బాషాకు కలిపి రెండు ఓట్లను హస్తం గుర్తు పైన వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సమావేశంలో సిపిఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోటార్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఎపిని రాజధాని లేని రాష్ట్రంగా చేశారు : టిడిపి

- రోడ్ షోలో పాల్గొన్న బైరెడ్డి శబరి, భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి, సిపి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను చేశారని టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియలు విమర్శించారు. శుక్రవారం పట్టణంలో టిడిపి, జనసేన ఉమ్మడిగా నిర్వహించిన రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తాలూకా జనసేన ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఒకసారి అవకాశం ఇవ్వండి అంటూ నమ్మించి అందరిని మోసం చేశారన్నారు. సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు. తాలూకా యువ నాయకులు భూమా జగత్ విద్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఈ జన సందోహాన్ని చూస్తుంటే వైకాపా పార్టీ వారికి బట్టలు సర్దుకునే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో కేంద్ర కాటన్ బోర్డు బోర్డు మాజీ సభ్యులు సిపి శ్రీనివాసరెడ్డి, జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఎస్వీ ప్రసాద్ రెడ్డి, అనంత రామ సుబ్బారెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని, ఆళ్ల నాగ శ్రీనివాసులు, సింగం భరత్ రెడ్డి, నల్లగట్ల రామ్మోహన్ రెడ్డి, రాము యాదవ్, ఎన్నారై గౌరు రామకృష్ణారెడ్డి, గంగుల పథ్వీరాజ్ కుమార్ రెడ్డి, గంగుల ప్రహ్లాద రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, పెట్రోల్ బంక్ రామకష్ణారెడ్డి, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, లింగందిన్నె మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, చింతకుంట జాఫర్ రెడ్డి, చింతకుంట రామ శేఖర్ రెడ్డి, బాచాపురం శేఖర్ రెడ్డి, రామాచారి, మనోహర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ మండలంలో ప్రచారం : ఉయ్యాలవాడ మండలం కొండుపల్లి గ్రామంలో జనసేన, టిడిపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియ, ఎంపి అభ్యర్థి శబరి తరపున జనసేన నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకులు, ఎస్ .లింగం దిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇరిగెల సుధాకర్ రెడ్డి, ఇరిగెల ప్రభాకర్ రెడ్డి , ఇరిగెల శ్రీనివాస్ రెడ్డి, ఇరిగెల శేఖర్ రెడ్డి, కొండుపల్లె ఉపసర్పంచ్ అంబటి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ షోలో పాల్గొన్న కూటమి అభ్యర్థులు బైరెడ్డి శబరి, భూమా అఖిలప్రియ

సున్నిపెంట కాలనీలో టిడిపి ప్రచారం

శ్రీశైలం ప్రాజెక్టు : శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం శ్రీశైల మండలం సుండిపెంట కాలనీలో టిడిపి, బిజెపి, జనసేన ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టిన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి, విపిఎ బెంజమెన్,ప్రవీణ్ తేజ, గుండయ్య యాదవ్, ఉమామహేశ్వరరావు, సురేష్, జనసేన నాయకులు నాగసాయి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రికి చేసిన అభివృద్ధిని చూసి తనను ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలను కోరారు. చాగలమర్రి పట్టణంలో గంగుల బిజేంద్రారెడ్డి శుక్రవారం ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహం అభిమానం పెద్ద ఎత్తునతరలి రావడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహం ఈనెల 13న సర్వత్రిక ఎన్నికల్లో చూపించి అత్యధికమెజార్టీ తీసుకురావాలని కోరారు. ర్యాలీలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి,చక్రం ప్రోప్రైటర్ షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ మహమ్మద్ సుహెల్, మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ , తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ఒక వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యం అని బనగానపల్లె వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపీ వైసీపీ అభ్యర్థి పోచబ్రహ్మానందరెడ్డిలు అన్నారు. శుక్రవారం అవుకు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాయని, మళ్లీ అటువంటి పాలన కావాలంటే కచ్చితంగా ఈసారి జరిగే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాల గాంధీ చౌక్ మార్కెట్ అభివద్ధికి తనవంతు కృషి చేస్తానని, ముస్లిం మైనార్టీల సంక్షేమ, అభివద్ధి వైఎస్సార్సీపీ ధ్యేయంగా పని చేస్తామని వైసీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ చౌక్ కూరగాయల, ఫ్రూట్ మార్కెట్‌లలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డా. నౌమాన్, మార్కెట్ కలాం, గన్నీ కరీం, తదితర వైసీపీ నాయకులతో ఎమ్మెల్యే ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని సాయిబాబా పేట 17వ వార్డు నందు కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దార సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి లను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, ల్యాబ్ రవి, శ్రీను, చింతా నాగేంద్ర, కేశవ, సురేష్ తదీతరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** శ్రీశైలం ఎమ్మెల్యేగా తనకు మరోసారి అవకాశం ఇస్తే శ్రీశైలం నియోజకవర్గాన్ని పులివెందుల నియోజకవర్గంలా అన్ని రంగాల్లో అభివద్ధి పరుస్తానని వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. అనంతరం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి. శిల్పా కార్తీక్ రెడ్డి. అహ్మద్ హుస్సేన్ తదితరులు మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వార్డుల నాయకులు, మహిళలు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** ప్రస్తుతం వస్తున్న సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సోసైటీ మాజీ చైర్మన్ మద్దిరాల రామసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లె గువ్వలకుంట్ల గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లు అందరూ ఆలోచించి ఫ్యాను గుర్తుపై ఓటువేసి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుదీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచు నక్క విజయ్కుమార్, నాయకులు అంకిరెడ్డి, కోటేశ్వరరెడ్డి, జగన్మోహన్రెడ్డి, బాలు, దానియేలు, మల్లికార్జున, రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, లోకేశ్వరరెడ్డి, చంద్రమౌళి. మల్లయ్య, రాజ్కుమార్, వెంకటలింగన్న, జగదీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

నంద్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

ఆత్మకూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

అవుకు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

నేడు చంద్రబాబు నంద్యాలకు రాక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నేడు నంద్యాలకు రానున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు రాజ్ థియేటర్ వద్ద జరుగు బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు.

చెంచులకు హైజిన్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - మహానంది : మహానంది మండలం అబ్బీపురం గ్రామ పరిసరాలలో ఉన్న చెంచుగూడెం చెంచులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ గ్రీన్ కోర్ వారి సహకారంతో 30 హైజిన్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం వారికి ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు మద్దులేటి, ఏపీ ఎన్జీవోల జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర రెడ్డి, మండల ప్రతినిధి రాంప్రసాద్, నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధంతో సమానం

ప్రజాశక్తి - బనగానపల్లె : ఓటు వజ్రాయుధంతో సమానమని,ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు .శుక్రవారం మండలంలోని పలుకూరు గ్రామంలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో ఓటు విశిష్టత, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు రాజు, సెక్రెటరీ బాల హనుమంతు, భాష తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సభలో నుండి వెనక్కి తిరిగిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - అవుకు : అవుకు పట్టణంలో శుక్రవారం సాయంత్రం బనగానపల్లె వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపీ వైసీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలు ప్రచారం కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలతో సభా స్థలికి చేరుకున్నారు. అక్కడ సభాస్థలిలో చల్లా విగ్నేశ్వర్ రెడ్డికి సరైన స్థానం కల్పించకపోవడంతో వెంటనే అక్కడి నుండి తన అనుచరులు, కార్యకర్తలతో ఇంటికి తిరిగి వెళ్లిపోయయారు. సభ నుండి చల్లా విగ్నేశ్వర్ రెడ్డి వెనక్కి తిరిగి వెళ్లిపోవడంతో సభలో కొంతసేపు నిశబ్ధ వాతావరణం నెలకొంది. మండలంలో మంచి పట్టు ఉన్న చల్లా కుటుంబానికి ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడంతో చర్చనీయాంశంగా మారింది.

పిడుగు పడి 70 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం- విఠలాపురం మధ్యలో గురువారం రాత్రి పిడుగు పడి 70 గొర్రెలు మృతి చెందాయి. వివరాలు.. బేతంచెర్ల గ్రామానికి చెందిన సుధాకర్, రాముడుతో పాటు మరి కొంతమంది గొర్రెలను మేపుకునేందుకు నందవరం గ్రామానికి వచ్చారు. గురువారం రాత్రి భారీ వర్షం కురవడంతో నందవరం-విఠలాపురం మధ్యలో గొర్రెల కాపరులు వేప చెట్టు కింద గొర్రెలను ఆపుకున్నారు. మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగు పడడంతో 70 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 30 గొర్రెలకు షాక్ తగిలి ప్రమాదానికి గురయినట్లు గొర్రెల కాపరులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి తమను ఆదుకోవాలని గొర్రెల కాపరులు కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం : డిఎస్‌పి

ప్రజాశక్తి - వెలుగోడు : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదే లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వెలుగోడు పట్టణంలో పోలీసుల కవాతు నిర్వహించారు. సోమవారం జరిగే పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ నాగభూషణం, యస్ఐ భూపాలుడు తోపాటు బియస్ఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

చలమ రేంజిలో చిరుత పులులు, ఎలుగు బంట్లు సంచారం

- సాయంత్రం 6 నుండి ఉదయం 6 వరకు ప్రయాణం వాయిదా వేసుకోండి : రేంజ్ అధికారి ఈశ్వరయ్య

ప్రజాశక్తి రుద్రవరం/మహానంది

చలమ రేంజిలో ఉన్న నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న నల్లమల అభయారణ్యంలో చిరుత పులులు, ఎలుగుబంట్లు ఎక్కువగా సంచరిస్తున్నారని, కావున ప్రయాణికులు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు ప్రయాణం వాయిదా వేసుకోవాలని చలమరేంజ్ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నాగార్జున శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్‌లో పెద్ద పులుల అభయారణ్యం నంద్యాల-గిద్దలూరు రహదారిలో అంకిరెడ్డి చెరువు నుండి ప్రకాశం జిల్లా సరిహద్దు వరకు చలమ రేంజ్ పరిధిలో చిరుతపులులు, ఎలుగుబంటి ల సంచారం ఎక్కువగా ఉందన్నారు. ఎక్కువగా ద్విచక్ర వాహనదారులపై చిరుత పులులు, ఎలుగుబంటిలు దాడి చేయడానికి ప్రయత్నిస్తుంటాయన్నారు. కావున ఈ రహదారిలో ప్రయాణం చేసే వాహనదారులు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిందిగా కోరారు.

శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొనాలి : సిఐ

ప్రజాశక్తి - పాములపాడు

మాట్లాడుతున్న సిఐ

సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొనాలని ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్ యాదవ్ కోరారు. శుక్రవారం పాములపాడు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులతో సిఐ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్, ఏఎస్ఐ ఏసయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామాల్లో ఉన్న ఇరు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై హరిప్రసాద్ అన్నారు.కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో మండలంలోని అన్ని పార్టీల నాయకులకు ఎన్నికల సమయంలో ఏవిధంగా నడుచుకోవాలన్న విషయాలపై నోటీసులు జారీ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు.

శిలబోయిన చెరువులో చేపలు మృతి

- మత్స్యకారులకు రూ.8 లక్షలకు పైగా నష్టం

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలో ఉన్న శిలబోయిన చెరువులో చేపలు మతి చెందాయి. వివరాలు.. ఆలమూరు గ్రామానికి చెందిన బెస్తలు ఈ ఏడాది శిలబోయిన చెరువులో చేపల పెంపకం చేపట్టారు. గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు కొత్త నీరు వచ్చి చేరడంతో చెరువులో ఉన్న చేపలు అస్వస్థతకు గురై మృతి చెందాయి. దీంతో బెస్తలకు రూ 8 లక్షల పైగా నష్టం వాటిల్లింది. మృతి చెందిన చేపలను గ్రామానికి చెందిన మండల సచివాలయం కన్వీనర్, వైసిపి నాయకులు పాణ్యం నాగేష్, పాణ్యం చంద్ర, దేవస్థానం కమిటీ చైర్మన్ సూలం ప్రభాకర్, బాలయ్య, పిల్లి సుబ్బారావు, పెద్ద ఈశ్వరయ్య ,హుస్సేన్ ఆన్సర్ వలి ,చెన్నయ్య, రహీం, నజీర్, పోజు భాష, ముత్తులూరు రాజా, గుత్తికొండ పుల్లయ్య పరిశీలించారు. బెస్తలకు ప్రభుత్వపరంగా నష్టపరహారం అందించేందుకు చర్యలు తీసుకుని తమవంతుగా వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, అభినందన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఆర్టీసీ ఆదాయంలోకి రావడానికి డ్రైవర్‌లు, కండక్టర్‌ల కృషి ఎంతో ఉందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్. రజియా సుల్తానా అన్నారు. నంద్యాల డిపోలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అత్యధిక ప్రతిభ కనబరచిన సిబ్బందిని ఆమె అభినందించారు. శుక్రవారం నంద్యాల ఆర్‌టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. అత్యధిక ఆదాయము తెచ్చిన కండక్టర్లను, డ్రైవర్లను యస్ రజియా సుల్తానా అభినందిస్తూ వారికి ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల డిపో మేనేజరు ఎ.గంగాధర రావు, అసిస్టెంట్ మేనేజరు మద్దిలేటి నాయుడు, అసిస్టెంట్ ఇంజనీరు జె.విజయకుమార్, స్టేషన్ మేనేజరు సిబి.తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా

బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

బావిలో దూకి ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నందికొట్కూరు మండలంలోని కొణిదల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు.. కొణిదెల గ్రామానికి చెందిన రమణమ్మ (67)కు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిద్దరికీ వివాహమైంది. తన పోషణ బాగోగులు ఎవరు పట్టించుకోకపోవడంతో రమణమ్మ మనస్థాపం చెంది బుధవారం బావిలో దూకింది. ఆ రోజు నుంచి ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలిస్తుండగా నాగుటూరు స్మశాన వాటిక పొలాల సమీపంలోని బావిలో శుక్రవారం ఆమె మృతదేహం లభ్యమయింది. మృతురాలి కోడలు రామలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మృతురాలు రమణమ్మ (దాచిన చిత్రం)

Annexure-27

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **B. VIRUPAKSHI**
H.No. 1-43, BC Colony, CHIPPAGIRI-518 396,
Chippagiri Village & Mandal,
Kurnool District. Andhra Pradesh

Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**

Name of the Constituency : **147 - Alur Assembly Constituency**

I, B. VIRUPAKSHI, S/o. **Late Chinna Anjinaiah** a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

(A) Pending Criminal Cases

SL. No	Name of the Court	Case No. & Dated	Status of Case(s)	Sections of the concerned and brief description of offence(s)
1.	JMFC, Alur	FIR No. 68/2024 of Aspari PS, Kurnool Dist.	Case in under Investi-gation	Under Section 188 R/w 34 IPC Conducted Public meeting without permission Violation of Model Conduct of Code (MCC)

Sd/ B. VIRUPAKSHI
147 - Alur Assembly Constituency

FORMAT C-1

Declaration about Criminal Cases

As per Judgment dated 25th Septem ber 2018 of Hon'ble Supreme Court of India in WP.(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: LAKKA KESAVA S/o. Lakka Jayaraju, H. No.30-52-14,Gandi nager, SPY Reddy quaters, NANDYAL Town & District.

Political Party: **INDIPENDENT**

Name of the Election: **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH**

Name of the Constituency: **139- NANDYAL ASSEMBLY CONSTIYUENCY**

I LAKKA KESAVA a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

SI. No.	Case No and Dated	Status of the case(s)	sections of the concerned and brief descripti on of off ence (s)
1.	Crime no.173/2023 Allagadda Police station Nandyal district.	No charge sheet filed	u/s225, r/w 34 IPC.

Sd/- LAKKA KESAVA
139- NANDYAL ASSEMBLY CONSTIYUENCY

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **DASARI CHINNA LINGAMAIAH**
S/o. Late Dasari Kanakamaiah
resident of H.No. 28-5F1, Chaboli Road,
Noonepalli, Nandyal,
Andhra Pradesh State, Pin code: 518411

Name of Political Party : **INDEPENDENT**

Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**

Name of the Constituency : **139, Nandyal Assembly Constituency**

I, **DASARI CHINNA LINGAMAIAH** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

a)	FIR No. with name and address of Police Station concerned	1. FIR No. 198/2016 2. FIR No. 37/2019 3. FIR No. 397/2022 4. FIR No. 237/2023	Nandyal II Town PS Nandyal I Town PS Nandyal Thaluka PS Nandyal II Town PS	Pending Pending Pending Pending
b)	Case No. with Name of the Court	1. J.F.C.M. Nandyal 2. SC/ST Court Kurnool 3. Pending 4. Pending	CC No. 2391/2019 SC/ST No. 92/2020 Pending Pending	Pending Pending Pending Pending
c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)	1. 323, 324, 506 2. 448, 355, 354B, 509, 506 & SC/ST 3. 447, 420, 468, 506 4. 420, 447, 506	Pending Pending Pending Pending	Pending Pending Pending Pending

Sd/ DASARI CHINNA LINGAMAIAH
139, Nandyal Assembly Constituency

చింతలముని,భగవాన్ నగర్ లలో సిపిఎం ప్రచారం

మాట్లాడుతున్న కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు

ఆర్.కృష్ణయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-కర్నూలు జిల్లా కురువ సంఘం

ప్రజాశక్తి- కర్నూలు జిల్లాపరిషత్

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.కిష్టన్న, జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు, ఎంకె.రంగస్వామి, జిల్లా కోశాధికారి కెసి.నాగన్న, నగర అధ్యక్ష,కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం నగరంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్యపై దాడిచేసిన నిందింతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుడిసె శివన్న ,బిసి.తిరుపాల్ ,బి.వెంకటేశ్వర్లు ,పెద్దపాడు ధనుంజయ ,పులన్న ,హరిదాసు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ప్రత్యేక సిబ్బంది

ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ ఉమాపతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 13న రెండులోక్ సభ , 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు నిర్వహించే ఎన్నికల నిమిత్తం నిమిత్తం, విద్యుత్ శాఖ ఆపరేషన్ సర్కిల్ కర్నూలు కర్నూలు , నంద్యాల జిల్లాలలో ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ ఎం.ఉమాపతి తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం కర్నూలు జిల్లాలో 2186 పోలింగ్ స్టేషన్లలో, నంద్యాల జిల్లాలోని 1621 పోలింగ్ స్టేషన్లలో విద్యుత్ సిబ్బందిని నియమించామని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని ఇవిఎంలను భద్రపరుచు రాయలసీమ కోస్తాంధ్ర యూనివర్సిటీలో మూడు స్ట్రాంగ్ రూములకు 125 కెవిఎ సామర్థ్యం గల జనరేటర్లను ఏర్పాటు చేసి , సంబంధిత 33/11 కెవి జి. పుల్లా రెడ్డి ఉప విద్యుత్ కేంద్రానికి సంబంధిత విద్యుత్ సిబ్బందిని 24గంటలు విధులు నిర్వర్తించుటకు ఆదేశాలు ఇచ్చామన్నారు. నంద్యాల జిల్లాలోని ఇవిఎంలను భద్రపరుచు శాంతిరం మరియు ఆర్జీఎం కళాశాలల యందు గల స్ట్రాంగ్ రూములకు మరియు సంబంధిత 33/11కెవి పాణ్యం ఉప విద్యుత్ కేంద్రానికి సంబంధిత విద్యుత్ సిబ్బంది 24 గంటలు విధులు నిర్వర్తించుటకు ఆదేశించామన్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో , కర్నూలు సర్కిల్, డివిజన్ , సబ్-డివిజన్ కార్యాలయాలలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సబ్ స్టేషన్ పరిధిలో బ్రేక్ డౌన్ గ్యాంగ్ లను తగు సామాగ్రితో ఏర్పాటు చేశామని, నిరంతర విద్యుత్ పర్యవేక్షణకు విద్యుత్ అధికారులను నియమించామన్నారు. ఎలక్షన్ విధులలో పాల్గొను విద్యుత్ సిబ్బంది సంఖ్య (క్యాడర్ వారిగా): ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 10, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 30, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 70, జూనియర్ ఇంజనీర్లు 77, ఓ అండ్ ఎం స్టాఫ్ 1396 మందిని నియమించినట్లు తెలిపారు.

ఇన్‌ఛార్జి సర్పంచిగా అన్వర్ బాషా

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం రాతన గ్రామ పంచాయతీకి ఇంచార్జి సర్పంచిగా అన్వర్‌బాష బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సర్పంచి రాచప్ప అనారోగ్య కారణాలవల్ల దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో జిల్లా ఉన్నతాధికారులు ఉపసర్పంచి అన్వర్ బాషకు ఇన్చార్జి సర్పంచిగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శివ పాల్గొన్నారు.

సిపిఎం కు పలు వార్డుల్లో అపూర్వ స్పందన

సిపిఎం రాష్ట్ర నాయకురాలు నిర్మల

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని చింతలముని నగర్, భగవాన్ నగర్ లలో సిపిఎం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సిపిఐ బలపరిచిన సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, సిపిఎం సీనియర్ నాయకులు రమణమూర్తి, గోవిందు, వెంకట రాముడు, ఏరియా నాయకులు బికె రామకృష్ణ లు పార్టీ కార్యకర్తలు నిర్వహిస్తూ ప్రతి ఇంటిని కలిసి సిపిఎంకు ఓటేయమని అభ్యర్థించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రత్యేక హోదా సాధించడంలో, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ సాధించడంలో తెలుగుదేశం, వైసీపీ రెండు విఫలమయ్యాయన్నారు. సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి శాసనసభకు పంపిస్తే ప్రత్యేక హోదా కోసం, రాయలసీమ అభివద్ధి కోసం పోరాడుతామని ప్రజలకు వివరించారు. కర్నూల్ నగరానికి ఒకవైపు తుంగభద్ర మరోవైపు హంద్రీనది ఉన్నప్పటికీ రోజు నీళ్లు ఇవ్వలేని దుస్థితి ఉందని, దీనికి కారణం టిడిపి, వైసిపి పాలకులేనని విమర్శించారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో మంచినీటి కోసం ట్యాంకర్ల దగ్గర కొట్టుకునే పరిస్థితి కల్లూరు కాలనీలలో ఉందంటే పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అయినా కాటసాని రాంభూపాల్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఏనాడైనా మన కాలనీ సమస్యలు పట్టించుకున్నారా అని ఆయనను నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎమ్మెల్యే అంటే తమ నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని ప్రజలను వెన్నంటి ఉండడమేనని, ప్రజలను విస్మరించి తమ సొంత ఆస్తులను పెంచుకోవడం కోసం భూ కబ్జాలకు పాల్పడడం కాదన్నారు. సిపిఎం ప్రచార బృందానికి వీధి వీధినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఆదరిస్తున్నారని పత్రిక ముఖంగా తెలిపారు. ఐదేళ్లకోసారి ఓట్ల కోసం మన ముందుకు వచ్చే ప్రజాప్రతినిధులను మట్టికరిపించి సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం పై మీ అమూల్యమైన ఓట్లను వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మారిన్న, నారాయణ, వెంకటేశ్వర్లు, మధు, రవి, మహేష్, శివ, బీ, లక్ష్మన్న, కొరివిపాడు మారన్న తదితరులు పాల్గొన్నారు.

పి .నిర్మల నాయకత్వంలో చింతలమునినగర్‌లో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

సుసంపన్నమైన లైఫ్ స్టైల్ పికప్ మోడల్స్ విడుదల

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : దేశవ్యాప్తంగా తాము మార్గ దర్శకత్వం వహిస్తున్న విభాగంలో దాని సుసంపన్నమైన లైఫ్ స్టైల్ పికప్ మోడల్స్‌కు సంబంధించిన ఫోర్ వీలర్ వాహనాలను ఇసుజు విడుదల చేసిందని ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరుకిషి మోటో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల వాహనాల శ్రేణి పికప్‌లను అందించడంలో బెంచ్ మార్క్ సెట్ చేసినందుకు తమకేంతో గర్వంగా ఉందన్నారు. సరి కొత్త వీ-క్రాస్ 4-4 టాప్ వేరియంట్లు ఎక్స టేరియర్ల పరంగా సొగసైనప్పటికీ ఇంకా క్లాస్సీ ఎలిమెంట్లను కలిగి ఉండి, ఆకర్షణీయతను పెంచుతాయని తెలిపారు. ముదురు బూడిద రంగులో స్టైలింగ్ అంశాలు ఫినిషింగ్ కలిగి ఉండడంతో కాలాతీత ఆకర్షణ సాధించ బడిందన్నారు. వాహన పరిధిలోని 4 నుండి 30 కిలోమీటర్ల వేగంగా నిర్వహించే హిల్ డీసెంట్ కంట్రోల్, వాలు వైపు డ్రైవింగ్ చేసేటప్పుడు ఆ సమయంలో వెనుక ఢీకొనే అవకాశాలను తగ్గించేందుకు తోడ్పడతాయన్నారు. రియల్ సీట్ ఆక్యుమెంట్ డిటెక్షన్ సెన్సార్లు, వెనుక సీటులోని ప్రతి ముగ్గురికి 3-పాయింట్ సీటు బెల్ట్‌ని ప్రామాణికంగా కలిగి ఉన్నాయని అన్నారు. అదనంగా డాష్ బోర్డు ఇన్‌స్ట్రుమెంటేషన్ క్లస్టర్‌లో ఐకాన్ గా వెనుక సీటులో ఉన్న వారి కోసం సీట్ బెల్ట్ హెచ్చరిక సూచిక ఉందన్నారు. ట్రాక్షన్ కంట్రోల్ సిస్టం, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ డీసెంట్ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని టోరు కిషి మోటో వెల్లడించారు. మరింత సమాచారం కోసం 1800 4199 188 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఆయన సూచించారు

ఇంటింటి ప్రచారం చేస్తున్న సిహెచ్ మద్దయ్య తదితరులు

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

జగనన్న తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కర్నూలు డిసిఎంఎస్ ఛైర్పర్సన్ దంపతులు సిహెచ్ శిరోమణి మద్దయ్య అన్నారు. కర్నూల్ సిటీ 48 వ వార్డు శారద నగర్ ,ఎస్‌బిఐ ఆఫీసర్స్, కాలనీ అపార్టెమెంట్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్‌ను, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని ప్రచారంలో భాగంగా వైసిపి సీనియర్ నాయకులు సిహెచ్ మద్దయ్య, డిసిఎంఎస్ చైర్మన్ , వార్డు మహిళలు నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

రాయలసీమను అభివృద్ధి చేసే పార్టీని గెలిపించండి

రాయలసీమ ఐక్య వేదిక వ్యవస్థాపకులు టిజి.వెంకటేష్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాయలసీమను అభివృద్ధి చేయాలని రాయలసీమ హక్కుల ఐక్య వేదిక 20 ఏళ్ల కిందట రాయలసీమ ఐక్యవేదిక పెట్టామని చాలా పోరాటాలు నిర్వహించమన్నారు. శుక్రవారం మౌర్య ఇన్‌లో విలేకరుల సమావేశంలో రాయలసీమ ఐక్య వేదిక వ్యవస్థాపకులు టిజి వెంకటేష్ మాట్లాడారు. చాలా మంది రాయలసీమ పార్టీలు చాలా పెట్టారని, ఫెయిల్ అయ్యాయని, చాలా మందికి చెప్పానన్నారు. ప్రత్యేక రాయలసీమ అంటే వ్యతిరేకించాను కానీ వినకుండా రాయలసీమ పార్టీలు పెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హైకోర్టు పెడతా అన్నారు . హైకోర్టు అంటే జడ్జిలు, లాయర్లు, కేంద్రం, అందరూ ఒప్పుకోవాలి ఎవ్వరు సుముఖత చూపలేదన్నారు. కానీ జగన్ హై కోర్టు ఇస్తామన్నారన్నారు. కనీసం బెంచ్ తీసుకోని అయిన హైకోర్టు కోసం పోరాటం చేద్దామని చెప్పానన్నారు. హై కోర్టు వచ్చింటే ఎంత మంది ఉపాధి పొందేవాళ్ళు అలా చేయలేదన్నారు. ఎయిర్ పోర్ట్ సాధించడానికి కృషి చేశానన్నారు. జగన్మోహన్‌రెడ్డి కి విజయవాడ కు విమానం తిరగడం ఇష్టం లేదన్నారు. అందుకే ఓర్వకల్ నుండి విమాన సర్వీస్‌లు నడపడం లేదన్నారు. ఇప్పుడు మూడు రాజధానులు అని పెట్టారని, బెంచ్ పెడతా అని చంద్రబాబు మ్యానిఫెస్టోలో పెట్టారని, అది అమలు జరపాలి.ఇప్పుడు కొత్తగా ఏమి అడగటం లేదన్నారు. పార్టీ ఏదైనా సరే చెప్పిన డిమాండ్లు చేయండి వారికి పట్టం కడతాం. రైల్వే స్టేషన్ మార్చుడానికి కషి, కొండారెడ్డి బురుజు లైటింగ్ అభివృద్ధి,తాగు నీటి కోసం రూ.150 కోట్లు కేటాయించామని, ఇలాంటి చాలా అభివద్ధి చేయించామన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు మినిస్టర్ గా ఉన్నపుడు చాలా పోరాటం చేశానన్నారు. చంద్రబాబు నాయుడు అది పూర్తి చేయాలి.లేకుంటే ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉద్యమించాలన్నారు. ఈ ప్రభుత్వం శ్రీశైలం దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్‌కు కొన్ని వంద కోట్లు ఖర్చు పెట్టారని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంన్నారు. తుంగభద్ర వెంట అక్కడక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టింటే చాలా అభివృద్ధి జరిగేది వందల కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులు గాలికి వదిలేశారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చేది నూటికి నూరుపాళ్ల కనిపిస్తుంది. రాయలసీమ హక్కుల వేదిక ముందే చెపుతుంది. రాయలసీమ ప్రాంతం నుండి మా హక్కులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఓర్వకల్ ప్రాంతంలో 30 వేల ఎకరాలు కబ్జాలకు గురికాకుండా కాపాడింది టిజి వెంకటేష్ మాత్రమేనన్నారు.రాయలసీమ విద్యార్థి నాయకులు శ్రీరాములు, చంద్రప్ప, రవి కుమార్, కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాయలసీమ విద్యార్థులుగా యువతగా రాయలసీమ అభివద్ధి చేసే పార్టీలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అలాంటి పార్టీలను గెలిపించుకోవడం కోసం కషి చేస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, రాయలసీమ ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిజి.వెంకటేష్

జిజిహెచ్‌లో అల్ట్రా సౌండ్ మిషన్ ఏర్పాటు పట్ల హర్షం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నెఫ్రాలజీ విభాగంలో ఏర్పాటుచేసిన అల్ట్రాసౌండ్ మిషన్‌ను ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి ప్రారంభించడం పలవురు హర్షం వ్యక్తం చేశారు. మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని నెఫ్రాలజీ విభాగంలో అల్ట్రాసౌండ్ మిషన్లను ప్రారంభించి రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలోని కిడ్నీ పేషెంట్లకు రీనల్‌బయాప్సీ, సిఎపిడి క్యాథ్రైజేషన్, కిడ్నీ మార్పిడి, పర్మ్ క్యాథ్రైజేషన్, జుగులార్ క్యాథ్రైజేషన్ ఇలాంటి పేషెంట్లకు అల్ట్రాసౌండ్ మిషన్ చాలా ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగంలో కిడ్నీ పేషెంట్లకు అత్యవసర సమయాల్లో స్కానింగ్ చేసే సదుపాయం ఉంటుందని తెలిపారు.ఆస్పత్రిలోని నెఫ్రాలజీ విభాగపు వైద్యులు, నెఫ్రాలజీ విభాగానికి సహాయ సహకారాలు , వైద్య పరికరాలు అందజేసినందుకు అడిషనల్ డిఎంఇ సూపరింటెండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నెఫ్రాలజీ విభాగపు వైద్యులు డాక్టర్ సోమ అనంత్, డాక్టర్ వెంకటపక్కి రెడ్డి, డాక్టర్ శ్రీధర్ శర్మ, పిజిలు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

FORMAT C-1
Declaration about Criminal Cases
(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **GOONDLA MALLIKARJUNA,** S/o. G. Nemaliah, resident of H.No. 4-8-374/1, Srigiri Colony, Srisailam, Andhra Pradesh State, Pin code: 518101.
Name of Political Party : **National Mahasabha Party**
Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**
Name of the Constituency : **135, Srisailam Assembly Constituency**

I, **GOONDLA MALLIKARJUNA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

a)	FIR No. with name and address of Police Station concerned	F.I.R. No. 27/2018 Srisailam I Town Police Station	F.I.R. No. 588/ 2020 Balaji Nagar Police Station Nellore	Not Applicable
b)	Case No. with Name of the Court	C.C. No. 262/2018, Junior Civil Judge Court Atmakur	C.C. No. 304/2023 Junior Civil Judge Nellore	Not Applicable
c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)	323, 506(ii), 509 IPC	420, 406 IPC r/w 34 IPC	Not Applicable

Sd/ GOONDLA MALLIKARJUNA
135, Srisailam Assembly Constituency

FORMAT C-1
Declaration about Criminal Cases
(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **Ramesh Salla, S/o. Bala Ankaiah Salla,** resident of D. No. 28/1491-A1, Vinayaka Nagar, Near Old Vijaya Bhanu Cotton Mill, Noonepalle, Nandyal Town and Mandal, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518501
Name of Political Party : **YUGA THULASI PARTY**
Name of Election : **AP Assembly Election 2024**
Name of the Constituency : **139, Nandyal Assembly Constituency**

I, **RAMESH SALLA,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool	Crime No. 79/2020	Fixing Trial Schedule	420, 506 r/w 34 IPC, 3(1)(r)(s), SC ST POA AMEND ACT-2015
2.	Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool	Crime No. 38/2021	Pending for appearance	420,354, 506 r/w 34 IPC, 3(1)(r)(s), SC ST POA AMEND ACT-2015, 3(2)(va) SC/ST (POA)

(B) Details about cases of conviction for criminal offences - NIL

Sd/- RAMESH SALLA
139, Nandyal Assembly Constituency

రిసెప్షన్ సెంటర్లలో పకడ్బందీ ఏర్పాట్లు

ఆర్‌యులో కలెక్టర్, ఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో రిసెప్షన్ సెంటర్లలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాధారణ ఎన్నికల దృష్ట్యా రాయలసీమ యూనివర్సిటీలో అన్ని నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లు, పార్కింగ్ ప్రదేశాన్ని జిల్లా ఎస్‌పితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాయలసీమ యూనివర్సిటీలో అన్ని నియోజకవర్గాలకు ఏర్పాటు చేస్తున్న ఇవిఎం రిసెప్షన్ సెంటర్లను పరిశీలిస్తూ వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ప్రతి బ్లాక్‌కు పవర్ బ్యాక్ అప్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షం పడినప్పుడు వర్షం నీరు నిల్వ ఉండకుండా, రిసెప్షన్ సెంటర్‌లోనికి రాకుండా చుట్టూ ట్రెంచ్ వేయించాలని ఇరిగేషన్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశం నుంచి రిసెప్షన్ సెంటర్‌కు వర్షంలో ఇవిఎంలు తడవకుండా ఉండేందుకు రేకులతో కూడిన ఒక దారిని ఏర్పాటు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి ఆటోలో కూడా ఇవిఎంతో కూడిన సిబ్బంది పార్కింగ్ ప్రదేశం నుంచి రిసెప్షన్ సెంటర్‌కు చేర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని డిటిసిని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశంలో కూడా తాత్కాలిక బయో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రిసెప్షన్ సెంటర్ల దగ్గర ఏర్పాటు చేసిన తాత్కాలిక ఫుడ్ కోర్టును తొలగించి చివరిన ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, టిడ్కో ఎస్ఇ రాజశేఖర్, ఆర్ అండ్‌బి ఎస్ఇ నాగరాజు, విద్యుత్ శాఖ ఎస్ఇ ఉమాపతి, డిటిసి శ్రీధర్, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యులో రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన, ఎస్‌పి జి.కృష్ణ కాంత్

పోలింగుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ డాక్టర్ సృజన

పజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఈనెల 13న జరిగే పోలింగుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎన్నికల పోలింగ్ సన్నద్ధత, వెబ్‌కాస్టింగ్, తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులతో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో, ఎంపిడిఒ నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులందరూ ఎంపిడిఒలతో సమన్వయం చేసుకొని ఈరోజు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అన్ని పోలింగ్ కేంద్రాలలో లే అవుట్ సిద్ధంగా ఉందా? ఫర్నిచర్ ఏర్పాటు చేశారా? పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేయడంతో పాటు వాష్ రూమ్‌లలో రన్నింగ్ వాటర్ వస్తున్నదా? పోలింగ్ కేంద్రాలలో లైట్, ఫ్యాన్ ఉన్నాయా? అనే విషయాలను నిర్ధారణ చేసుకోవాలన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల బయట షామియానా, కుర్చీలు, తాగునీటితో పాటు పోలింగ్ కేంద్రాల బయట లైటింగ్ కూడా ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3 బెల్ ఇంజనీర్లను కేటాయించామని, ఏదైనా మిషన్ పని చేయకపోయినా, సాంకేతిక సమస్యలు వచ్చినా, వాటిని సరి చేయుటకు బెల్ ఇంజనీర్లు 15 నుండి 20 నిమిషాల్లో సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా సిద్ధంగా ఉండాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రం నుండి మెషీన్ పని చేయనట్లు సమాచారం వచ్చి వాటిని సరి చేయుటకు బెల్ ఇంజనీర్ సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎంత సమయంలో సమస్యను పరిష్కరించారనే విషయాన్ని ఈరోజు మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. అదే విధంగా కమ్యూనికేషన్‌కు సంబంధించి ఏ పోలింగ్ కేంద్రంలో ఎంత పోలింగ్ పర్సంటేజ్ నమోదైందనే వివరాలను ఏ ఫార్మాట్‌లో తీసుకోవాలి, సంబంధిత వాటిని తనకు ఏ విధంగా పంపాలనే దాని మీద కూడా మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్‌కు సంబంధించి కెమెరాలను ఏర్పాటు చేసే పనులు ఈరోజు పూర్తవగానే డ్రైరన్ నిర్వహించాలని, అదే విధంగా మీ పరిధిలో ఉండే పోలింగ్ కేంద్రాల్లో అమర్చిన వెబ్ కాస్టింగ్ ఫీడ్ ఏ విధంగా వస్తుందని తెలుసుకొనుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకొని, మానిటర్ చేయాలన్నారు. 1096 పోలింగ్ లొకేషన్‌లలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు, మెడికల్ క్యాంప్‌లో ఓఆర్ఎస్, డయాబెటిస్, బిపి, పారాసెటమాల్ మాత్రలు, ఫస్ట్ ఎయిడ్‌లో ఉండాల్సిన అన్ని రకాల మెడిసిన్స్‌ను మెడికల్ క్యాంప్‌లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒను కలెక్టర్ ఆదేశించారు.

ఎంపికయిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

డాక్టర్ కె వి సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన దివిస్ లాబరేటరీస్ సీనియర్ మేనేజర్ పూర్ణ ప్రసాద్ అసిస్టెంట్ మేనేజర్ అమర్నాథ్‌రెడ్డిలతో పాటు ఇతర ప్రతినిధుల బృందం ఈ ఎంపికలను నిర్వహించారు. 80 మంది విద్యార్థులకు గాను 40 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్లలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజయ లక్ష్మమ్మ పాల్గొని ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బివి.రమణ, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జోనల్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ నిజాముద్దీన్ ఇతర హెచ్ఒ డి లు , కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

భారీగా హాజరయిన ప్రజలు , ప్రజలకు అభివాదం చేస్తున్న బిసి జనార్దన్‌రెడ్డి

ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్టు : బిసి

- జిఒ కాపీలను తగలబెట్టి నిరసన

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజల భూములను లాక్కునందుకే సిఎం జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని పలుకూరులో ఆయన రోడ్ షో నిర్వహించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు జిఓ కాపీలను బిసి, టిడిపి నాయకులు తగలబెట్టి నిరసన తెలిపారు. బిసి.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పలుకూరు గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నా ఐదేళ్లు అధికారంలో ఉండి వైసిపి నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండి కూడా ట్యాంకర్లు పెట్టి మేము నీటి సమస్య తీరుస్తున్నామని తెలిపారు. నాపరాయి పరిశ్రమను నాశనం చేసిన అసమర్థ ఎమ్మెల్యే కాటాసాని అని ఆరోపించారు. నాపరాయి ట్రాక్టర్, లారీలు రోడ్ మీదకి రావాలంటేనే బయపడుతున్నారని, హెవీలోడ్ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. సిగ్గుశరం లేకుండా ఆడవాళ్ల మీద దాడులు చేయిస్తున్నారని, నివాసయోగ్యమైన స్థలంలో జగనన్న కాలనీ వేస్తే తుమ్మచెట్లు మొలిసాయని విమర్శించారు. మన భూములకు రక్షణ ఉండాలంటే టిడిపికి పార్టీకి ఓటు వేసి, చంద్రన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. జూన్ 4న టిడిపి ప్రభుత్వం, బనగాన పల్లెలో తాను గెలిచిన వెంటనే కర్నూలులో కట్టించుకున్న కొట్టానికి పారిపోవడానికి సిద్ధంగా ఉండు కాటసాని అని అన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సోమవారం జరిగే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, చల్లా మద్దిలేటి వల్లెపు శంకర్, రాంపుల్లయ్య యాదవ్, టిడిపి, జనసేన, బిజెపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలతో ముస్లిం, దళితులకు ముప్పు

జి రాం పుల్లయ్య యాదవ్ జొహరాపురంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి విస్తత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జొహరాపురంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థికి ఘనంగా స్వాగతం పలుకుతున్న సిపిఎం నాయకులు

రాష్ట్రంలో తెలుగు దేశం, జనసేన, వైసిపి పార్టీలకు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి జి.రాంపుల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు, దళితులకు ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. అందుకే బిజెపికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని ఆయన కోరారు. ఇండియావేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని జొహరాపురంలో కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జి.రాంపుల్లా యాదవ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత రెండు రోజుల క్రితం ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేసి భయభ్రాంతులకు గురిచేసారన్నారు. ఇప్పటికే ఎన్ ఎన్ఆర్‌సి, సిఎఎ చట్టాల వల్ల తీవ్ర నష్టం వాటిలిందన్నారు. దేశానికి ప్రధానమంత్రి మోడీ చేసింది ఏమీ లేక మతోన్మాద భావోద్వేగాన్ని రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి వంటి విభజన హామీలను తుంగలో తొక్కారన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రజలపై విపరీతమైన భారాలు మోపారన్నారు. రాష్ట్రంలో వైసిపి పభుత్వం ఐదేళ్లలో చేసింది అభివృద్ధి శూన్యమేనని పేర్కొన్నారు. గతంలో బిజెపితో జతకట్టి రాష్ట్రాన్ని ఎలాంటి అభివృద్ధి చేయని చంద్రబాబు నాయుడు మరోసారి ఇప్పుడు కూటమితో ముందుకు రావడం సిగ్గుచేటని అన్నారు. అందుకే ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు విజయ్ నగర నాయకులు మహమూద్, రంగస్వామి, నాగరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ఐటిఐ కాలేజీలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికి జిల్లా లోని ప్రభుత్వ , ప్రైవేటు ఐటిఐలలో ప్రవేశానికి ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ద్వారా web site iti.ap.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి పాసైన అభ్యర్థులు లేదా ఇంటర్, డిగ్రీ పాసైన లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులు. దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేది 2024 జూన్ 10. మహిళా అభ్యర్థులకు ప్రతి ట్రేడ్ నందు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉంది. పూర్తి వివరాలకు తమ సమీప ప్రభుత్వ , ప్రైవేటు ఐటిఐలలో సంప్రదించాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని రాష్ట్ర జనరల్ సెక్రటరీ దామోదర చౌదరి , జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.

నంద్యాలకు ట్రైనీ ఐపిఎస్‌లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 13న జిల్లాలో జరిగే ఎన్నికలకు సంబంధిచి భద్రతాపరమైన చర్యలు, సాదారణ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, బందోబస్తు ఏర్పాట్ల గురించి తెలుసుకొని శిక్షణ పొందేందుకు 9 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు ఇటీవల నంద్యాల జిల్లాకు విచ్చేశారు. వారు జిల్లా పోలీస్ కార్యాలయం చేరుకొని ఎస్పీని, ఎన్నికల ప్రత్యేక పోలీసు అధికారి హిమాన్సు శంకర్ త్రివేదిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి రఘువీర్ రెడ్డి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. జిల్లా ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది శిక్షణలో భాగంగా వారిని నంద్యాల సబ్ డివిజన్‌కు అయూష్ పాండె, మానసవీ శర్మ, స్యాముయల్ కేడ్రిక్ నర్రూ, డోన్ సబ్ డివిజన్‌కు గోల్డి గుప్తా, ప్రశాంత్ సురేశ్ దగలే, రోహన్ కేషన్, ఆత్మకూర్ సబ్ డివిజన్‌కు అన్ను తటు, నిషా యాదవ్, వైశాలి జైన్‌లను కేటాయించారు.